



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 24-6-2025 పేజీలు:16



# విశాఖలో హోరెత్తిన యువత పోరు



- దద్దరిల్లిన కలెక్టరేట్
- తరలి వచ్చిన వైసీపీ శ్రేణులు
- భారీగా హాజరైన యువత

**విశాఖపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్ :** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కార్ పై చేపట్టిన నిరసన గళంతో విశాఖ కలెక్టరేట్ దద్దరిల్లింది. జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు ఆధ్వర్యంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఉరుకూటి చందు నిర్వహణలో.. సోమవారం జిల్లా పరిషత్ జంక్షన్ నుండి జిల్లా కలెక్టరేట్ వరకూ "యువత పోరు" భారీ నిరసన ర్యాలీగా వెళ్లి అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు మాట్లాడతూ.. రాష్ట్రంలో యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం కొత్తగా ఉద్యోగాలు ఇవ్వక, ఇస్తానన్న నిరుద్యోగ భృతి ఇవ్వక మోసం చేస్తూ, ఉన్న ఉద్యోగాలు తీసివేస్తూ లక్షలమంది పొట్ట కొడుతోందన్నారు. షెడ్యూల్ ప్రకారం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులకు టీడీపీ కూటమి సర్కారు స్వస్తి పలికిందని, 2024- 25 విద్యా సంవత్సరానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.2,800 కోట్లు, హాస్టల్ మెయింటెనెన్స్ ఖర్చులు కింద రూ.1,100 కోట్లు కలిపి మొత్తం రూ.3,900 కోట్లు చెల్లించాల్సి ఉన్నప్పటికీ ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి రూ.3,900 కోట్లు అవసరం అయితే బడ్జెట్‌లో కూటమి సర్కారు కేవలం రూ.2,600 కోట్లు మాత్రమే కేటాయింపులు జరిపిందని, మొత్తం రూ.7,800 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని, వెంటనే ఆ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, చిరుద్యోగుల తొలగింపు కార్యక్రమం కొనసాగుతుండడం అందరినీ ఆందోళన కలిగిస్తోందని, 2.66 లక్షల మంది వాలంటీర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. వారిని నమ్మించి మోసం చేయడమే కాకుండా (తరువాయి 2వ పేజీలో)

## లూలూ భూములపై
# కేసులే కేసులు



- ముందుకు కదలని నిర్మాణాలు
- వెల్లడించిన బాధిత రైతుల న్యాయవాదులు

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

పక్కా ప్రైవేట్ జిరాయితీ భూములను అడ్డగోలుగా కార్పోరేట్ సంస్థలకు కూటమి ప్రభుత్వం కట్టబెట్టడం చాలా అన్యాయమని సుప్రీంకోర్టు న్యాయవాది వాడపల్లి శివానంద ఆరోపించారు. సోమవారం ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను పత్రికల ద్వారా ప్రజలకు తెలియజేసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. విశాఖ నడిబొడ్డున రూ. వెయ్యి కోట్ల విలువైన రైతుల భూములను ఆక్రమించి లూలూ సంస్థకు కట్టబెట్టడాన్ని ఆయన తప్పుబట్టారు. పాండురంగా పురంలోని హార్బర్ పార్క్ కు చెందిన సర్వే నెంబర్ 1011/ ఎ1, ఎ2 లోని 13.08 ఎకరాల భూమిని ప్రభుత్వం అనధికారికంగా లులు అనే సంస్థకు 99 ఏళ్లకు లీజుకు ఇవ్వడం చట్టబద్ధం కాదన్నారు. మార్చి 26వ తేదీన జీవో ఎంఎస్ నెంబర్ 42 ద్వారా లూలూ సంస్థకు అక్రమంగా కట్టబెట్టిందని ఆరోపించారు. దీంతో రైతులు కోర్టును ఆశ్రయించారని, కోర్టులో పలు పిటిషన్ల విచారణ జరుగుతుందని (తరువాయి 2వ పేజీలో)

## యమ డేంజర్...
# ఈ రహదారి



- రెండు కి.మీ. దూరం.. నిత్యం ప్రాణసంకటం
- ఆరు వరసల రోడ్డయినా ప్రమాదాలు మామూలే
- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, ఎన్‌హెచ్ఏఐ ఇంజనీర్లు

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

ఆనందపురం - అనకాపల్లి జాతీయ రహదారి ప్రమాదకరంగా మారింది. పేరుకే గొప్పగా ఉన్నా ఆ మార్గంలో వెళ్లాలంటేనే కొందరు ప్రమాదాల బారిన పడుతున్నారు. తికమకలు కొన్నయితే...ఏకంగా పెందుర్తి సమీపంలోని సరిపల్లిలో రెండు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం సరిగ్గా జరగక వాహన దారులు బోల్తా కొడుతున్నారు. నిత్యం ప్రమాదాలు స్థానికులను భయభ్రాంతులకు గురి (తరువాయి 2వ పేజీలో)

## పాము కాటుకు
## ఉక్కు ఉద్యోగి మృతి



**గాజువాక, జూన్ 23, మేజర్ న్యూస్:** విశాఖ ఉక్కు టౌన్‌షిప్‌లోని ఇంట్లో నిద్రిస్తున్న ఉద్యోగి తాగరంపూడి శ్రీనివాస్ (58) పాము కాటు వల్ల దుర్మరణం చెందారు. తెల్లవారు జాము 4.15 నిముషాలకు పాము కుట్టినట్టు తెలిసింది. వెంటనే ఉక్కు జనరల్ ఆసుపత్రికి వెళ్లి డ్యూటీ డాక్టర్‌తో మాట్లాడుతుండగానే శ్రీనివాస్ కుప్పకూలి పోయినట్టు తెలిసింది. అయితే డాక్టర్‌కు తన

(తరువాయి 2వ పేజీలో)


## సాలూరు మున్సిపల్ కార్యాలయంలో
# ఏసీబీ దాడులు






**పాచిపెంట/ సాలూరు, జూన్ 23, మేజర్ న్యూస్:** సాలూరు పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ జయరామ్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్ జయ రామ్ ఈనెల 13వ తేదీన బదిలీపై సాలూరు మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకోవడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ జయ రామ్ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని ఫిర్యాదు అందడంతో ఆయన గతంలో ఏ ఏ ప్రాంతాలలో పనిచేశారో ఆయాచోట్ల ఏకకాలంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టడం జరిగింది. సాలూరు మున్సిపల్ కమిషనర్ ఎస్ జయ రామ్ గతంలో విశాఖపట్నం, శ్రీకాకుళం, ప్రస్తుతం సాలూరు కార్యాలయం తో పాటు ఆయన స్వగృహమైన విశాఖపట్నం మాధవధారలో కూడా ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.

## అంగరంగ వైభవంగా స్వామి నిత్య కల్యాణం



**సింహాచలం, జూన్ 23, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింప జేశారు నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల,గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచ రాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన,పుణ్యాహ వచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు కంకణ ధారణ నూతన యజ్ఞోపవీత సమర్పణ,జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ,తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు,స్వామివారి ప్రసాదాలను అందజేశారు అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు



**లక్కవరపుకోట, జూన్ 23, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎల్కోట హాస్టల్ జంక్షన్ వద్ద విశాఖ అరకు ప్రధాన రహదారిపై సోమవారం ఎల్ కోట ఎస్సై నవీన్ పడాల్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు అటుగా వచ్చిన ప్రతి వాహనాన్ని ఆపి నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వాహనాలపై ఫైన్లు వేశారు హెల్మెట్ లేకుండా పాత చలానాల కట్టకుండా తిరిగే వాహనదారులచే చలానాలు కట్టించారు వాహనాలు అతివేగంగా నడిపే వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాలను రోడ్లపై నడపాలని నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫైన్లు వేయడం జరుగుతుందని ఎస్ఐ అన్నారు అతివేగం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తద్వారా నష్టం తప్పితే లాభాలు లేవు కనుక వాహనాలను నెమ్మదిగా నడిపి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు అక్రమ మద్యం రవాణా గంజాయి రవాణాకి పాల్పడితే శిక్షలు తప్పవు అన్నారు మండలంలో అసాంఘిక కార్యక్రమాలు అనవసర గొడవలకు తగాదాలకు దిగవద్దని అన్ని గ్రామాల్లో శాంతిభద్రతల రక్షణ లో పోలీసులకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## నిడదగల్లు విద్యార్థులకు ట్రిబుల్ ఐటీలో సీట్లు



**సీతానగరం జూన్ 23 మేజర్ న్యూస్:** ఐఐఐటి ఫలితాలలో మండలంలో నిడగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భోగి హాసిని, కేతల ప్రవీణ్ .రాయిపల్లి ప్రజ్ఞ విద్యార్థులు విడుదల చేసిన ట్రిబుల్ ఐటి కాలేజీల్లో సీట్లు సంపాదించారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎల్ పాత్రుడు . పాఠశాల సిబ్బంది పాఠశాల కమిటీ చైర్మన్ కరి రామకృష్ణ . గ్రామస్తులు అభినందించారు.

(మొదటి పేజీ తరువాయి)

## యువత పోరు

వారికి ఇస్తానన్న రూ.10వేలు జీతం ఇవ్వక, ఉన్న ఉద్యోగాన్నీ పీకేశారని ఆరోపించారు. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్లో పని చేసిన 18 వేల ఉద్యోగులు రోడ్డున పడ్డారని, ఏపీ ఫైబర్ నెట్ లో 2 వేల మందిని తొలగించారని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖలో స్పెషలిస్ట్ వైద్యుల నియామకం ఆపేశారని, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లపై రాజకీయ కక్షలతో తొలగిస్తున్నారని, ఎండీయూ వాహనాలు రద్దు చేయడం వల్ల 20 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఆప్కాస్ రద్దు చేసేందుకు ప్రయత్నించడం దారుణమని, పశుసంవర్ధక శాఖలో చిరుద్యోగులనూ తొలగించేందుకు ఉపక్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, నియోజకవర్గ సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, మళ్ళ విజయ ప్రసాద్ , తిప్పల దేవన్ రెడ్డి , మొల్లి అప్పారావు, విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర, శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, మాజీ శాసన సభ్యులు తైనాల విజయ కుమార్, చింతలపూడి వెంకట రామయ్య , డిప్యూటీ మేయర్ కటమూరి సతీష్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దొడ్డి కిరణ్, యువజన విభాగం ఆధికార ప్రతినిధి మహ్మద్ ఇమ్రాన్, యువజన విభాగం జోనల్ అధ్యక్షులు అంబటి శైలేష్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కొండా రెడ్డి, రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు పేర్ల విజయ్ చందర్, జాన్ వెస్లీ , జిల్లా మాజీ అధ్యక్షులు కోలా గురువులు, పార్టీ నాయకులు రొంగలి జగన్నాథం , గొలగాని శ్రీనివాస్ , జీవీ రవి రాజు , సతీష్ వర్మ , జిల్లా అనుబంధ అధ్యక్షులు పేడాడ రమణి కుమారి, ససపల రవీంద్ర భరత్, శివ రామకృష్ణ, బర్కత్ అలీ, సకలభక్తుల ప్రసాదరావు, కర్రి రామి రెడ్డి, బోండా ఉమా మహేశ్వరరావు, దేవరకొండ మార్కొండేయులు, పిలా ప్రేమ కిరణ్ , కార్పొరేటర్లు బాణాల శ్రీనివాస్ , కటారి అనిల్ కుమార్ రాజు , ముప్ప లక్ష్మి , పద్మా రెడ్డి , చెన్నా జానకి రామ్ , రెయ్యి వెంకట రమణ , కోడిగుడ్ల పూర్ణిమ, అల్లు శంకర్ రావు , వావిళ్ళ ప్రసాద్, కరజాడ వెంకట నాగ శశికళ, బిపిన్ కుమార్ జైన్ , రాష్ట్ర జిల్లా పార్టీ మరియు అనుబంధ కమిటి సభ్యులు అల్లంపల్లి రాజ బాబు , మాధవి వర్మ, బి పద్మావతి , శ్రీదేవి వర్మ , రామ్మన్న పాత్రుడు , కిరణ్ రాజు , పల్లా దుర్గారావు, డా.మంచా నాగ మల్లీశ్వరి, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేసులే కేసులు

స్థల యజమానులు వారి తరపున న్యాయవాదులు తెలిపారు. ఈ భూమి చింతకాయల తమ్మయ్యనాయుడు వారసులకు చెందినదని, ఏళ్ల తరబడి వీళ్ల స్వాధీనంలో ఉందని, 1984లో రోడ్డు విస్తరణ కోసం 29 సెంట్లు భూ సేకరణ చేపట్టిందని కూడా తెలిపారు. రూ. వెయ్యి కోట్ల విలువైన ఈ భూమిని కేవలం రూ. 6 కోట్లకే లీజుకివ్వడం దారుణమన్నారు. అదీ కూడా 99 ఏళ్లకు లీజు కివ్వడం రైతులను దగా చేయడమేనని ఆరోపించారు. రైతులకు ఎలాంటి పరిహారం గానీ, మాట వరసకు చెప్పడం కూడా చేయలేదన్నారు. ఈ భూమికి చెందిన రైతులకు, రైతుల తరపున వాదిస్తున్న న్యాయ వాదులకు ప్రభుత్వ పెద్దల నుంచి ప్రాణ హాని ఉందని వెల్లడిరచారు. ఆ స్థలానికి సంబంధించి పదిమంది యజమానులు , వారి వారసులు ఉన్నారని వారిని సంప్రదించకుండా వారికి ఎటువంటి నష్ట పరిహారం చెల్లించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా ప్రైవేటు సంస్థకు కేటాయించడం పై బాధితులు హైకోర్టులో న్యాయ పోరాటం చేస్తున్నారన్నారు. దీనిపై ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో నాలుగు రిట్ పిటిషన్ లు సుప్రీంకోర్టులో ఒక స్పెషల్ లీవ్ పిటిషన్ వేయడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాల్సి ఉందని అప్పటివరకు ఈ స్థలానికి సంబంధించి ఎటువంటి నిర్మాణాలు చేపట్టడం కానీ ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరపరాదని ఆయన సూచించారు. అలా ఎవరైనా జరిపితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుందన్నారు. ప్రభుత్వం బాధితుల నష్ట పరిహారం చెల్లించి ఆ స్థలాన్ని తీసుకోవాలనుకుంటే ప్రభుత్వానికి ఇచ్చేందుకు స్థల యజమానులు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అడ్వకేట్లు జనపాముల వెంకట కొండలరాయుడు, యెన్ని కృష్ణ, ఎల్లా పంతులు, గున్నా కామేశ్వరరావుతో పాటు పలువురు బాధితులు పాల్గొన్నారు.

## యమ డేంజర్... ఈ రహదారి

చేస్తున్నాయి. ఈ జాతీయ రహదారిని 2014-19 మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం నిర్మించింది. అప్పట్లో పలుచోట్ల భూ వివాదాలు తలెత్తాయి. వాటన్నింటినీ పరిష్కరించినా.. పెందుర్తి మండలం సరిపల్లి సమీపంలో నెలకొన్న వివాదం నేటికీ అపరిష్కృతంగానే ఉది. రాంపురం సమీపం నుంచి పాత పెందుర్తి వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర జాతీయ రహదారి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. రోడ్డు నిర్మాణం సాఫీగా పూర్తికాలేదు. అందుకు ప్రజా ప్రతినిధులు గానీ, స్థానిక ఎన్హెచ్ఏఐ ఇంజనీర్లు కానీ పట్టించుకోలేదు. ప్రధానంగా రింగు రోడ్డు నిర్మాణం జరగకపోవడంతో నగరంలోకి వచ్చే వాహన చోదకులు కిలోమీటర్ల దూరం ముందుకెళ్లి.. తిరిగి వెనక్కి రావాల్సి వస్తోంది. ఈ క్రమంలో ఎందరో ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ సమస్య పరిష్కారానికి గత వైకాపా ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదు. పరిహారం విషయమై రైతులు కోర్టును ఆశ్రయించడంతో ఎక్కడి పనులు అక్కడే స్తంభించిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఈ సమస్యను పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### వరుస ఘటనలతో బెంబేలు..!

రెండేళ్ల క్రితం రాంపురం సమీపంలో ఓ కారు ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొని ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. ఇదే ప్రదేశంలో గతంలోనూ రెండు వేర్వేరు ప్రమాదాల్లో రోడ్డు దాటుతున్న ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇటీవల అక్కడే ఇసుక లారీ అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ నెల 1న పెందుర్తి పెద్ద చెరువు సమీపంలో ద్విచక్ర వాహన ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. గతంలో ఒక అంబులెన్సు బోల్తా పడి రోగి సహా నలుగురు గాయాల పాలయ్యారు. ఇటీవల ఓ లారీ కాలిబాటపైకి దూసుకెళ్లడంతో రెయిలింగ్ ధ్వంసమైంది. పెందుర్తి పెద్ద చెరువు సమీపంలో నిలిచిపోయిన పనుల వద్ద రహదారి అత్యంత ప్రమాదకరంగా మారింది. ఇక్కడ పల్లంగా ఉన్న మలుపు వద్ద వాహనాలు వేగంగా వెళుతూ అదుపు తప్పుతున్నాయి. అదే విధంగా అసంపూర్తి రహదారిలో పలువురు యువకులు ద్విచక్ర వాహనాలతో ఫీట్లు చేస్తూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు.

## పాము కాటుకు ఉక్కు ఉద్యోగి మృతి

ఫోన్ లాక్ నెంబర్ చెప్పడంతో అతని వివ రాలు తెలుసుకున్నారు. వెంటనే కిమ్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా దారిలోనే చనిపోయినట్టు నిర్ధారిం చారు. పాము కాటుకు గురయిన శ్రీనివాస్ ట్రాఫిక్ డిపార్ట్మెంట్లో పని చేస్తున్నారు. శ్రీనివాసికి భార్య, కొడుకు, కుమార్తె వున్నారు.

## మా పాఠశాల మాకు కావాలి

- హిక్కింవలస పాఠశాలలో 3,4,5 తరగతులను కొనసాగించాలి
- గ్రీవెన్స్‌లో వినతి అందజేసిన తల్లిదండ్రులు,విద్యార్థులు
- ప్రభుత్వ పాఠశాల విలీనం ఆపాలని గ్రామస్తులు వినతి




**గరుగుబిల్లి, జూన్ 23, మేజర్ న్యూస్:** మా స్కూల్ మాకు కావాలని అదేవిధంగా హిక్కింవలస గ్రామం లోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని మూడు, నాలుగు, ఐదవ తరగతులను గరుగుబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలీనం చేయవద్దని కోరుతూ పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం నిర్వహించిన గ్రీవెన్స్ లో అధికారులకు విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు వినతి పత్రం అందజేశారు. ఈమేరకు సోమ వారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్ కార్యక్రమానికి విద్యార్థులు,తల్లిదం డ్రులు,తోపాటు పలువురు పెద్దలు తరలివెళ్లి అధికారులకు సమస్యను వివరించారు. హిక్కింవలస పాఠశాల నుండి గరుగుబిల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు సుమారు కిలో మీటర్ పైబడి దూరం ఉండడంతో తమ పిల్లలను పంపించలేమని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారు లకు తెలియజేశారు. హిక్కింవలస గ్రామంలో ప్రభుత్వం పాఠశాల ప్రారం భించిన దగ్గర నుంచి ఒకటి నుండి 5వ తరగతి వరకు తరగతులు కొనసాగుతున్నాయని అయితే ప్రభుత్వం ఇటీవల మూడు నాలుగు ఐదు తరగతులను గరుగుబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలీనం చేయడంతో అప్పటినుండి కొనసా గుతూ వస్తున్న ప్రాథమిక పాఠశాల లో 3,4,5,తరగతులను కొనసాగిం చేందుకు తగు చర్యలు చేపట్టాలని ఇప్పటికే పలు మార్లు మండల అధి కారులు తెలియజేయడం జరిగిందని అయినప్పటికీ చర్యలు శూన్యమని పాతిన తిరుపతిరావు, పాతిన పోలీస్, తూముల భాస్కరరావు, తదితరులు తెలియజేశారు. ఈమేర కు అధికారులు పట్టించుకుని హిక్కింవలస పాఠ శాలలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు తరగ తులను కొనసాగించేందుకు తగు చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు తల్లి దండ్రులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.




## ఎస్. ఏ. ఏ.పీ చైర్మన్ రవి ని కలిసిన బుచ్చిరాజు



**సబ్బవరం, జూన్ 23, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామం నుంచి ఆంధ్రప్రదేశ్ క్రీడ ప్రధికార సంస్థ డైరెక్టర్ పి.బి.వి.ఎస్.ఎన్ బుచ్చిరాజు. విజయవాడ వెళ్లి ఎస్.ఏ. ఏ.పీ ఆఫీసులో ఎస్.ఏ. ఏ.పీ చైర్మన్ రవి నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చంతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బుచ్చిరాజుతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తొలి అడుగు కార్యక్రమంలో
## పాల్గొన్న సుందరపు,ప్రగడ



**అచ్చుతాపురం, జూన్ 23, మేజర్‌న్యూస్:** అమరావతిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అనకాపల్లి ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ శ్ధాళి రంగనాయకులు రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు మరియు అధికారులుతో కలిసి పాల్గొన్నారు.

## యువత పోరు నిరుద్యోగ భృతి
### - ధర్నా కార్యక్రమం విజయవంతం




**అచ్యుతాపురం, జూన్ 23, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం విద్యార్ధులు మరియు యువత నిరుద్యోగలు పెద్ద సంఖ్య లో వచ్చి పీజు పోరు విజయవంతం చేసిన నిరుద్యోగ భృతి కార్యక్రమం విజయవంతం చేసినందుకు ఎలమంచిలి నియోజవర్గ యువజన విభాగ అధ్యక్షులు సింహాద్రి బుజ్జి నాగు నూకరాజు అచ్చుతాపురం మండల విభజన విభాగ అధ్యక్షులు కారుకుండే శ్రీను కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్ధులకు నిరుద్యోగులకు పేరు పేరు అభినందనలు తెలియజేశారు యోజన.

## నెంబర్ ప్లేట్లు లేని, అధికలోడు లారీలపై అధికారులకి ఎందుకంత ప్రేమ?



**మునగపాక, జూన్ 23, మేజర్‌న్యూస్:** అనకాపల్లి బైపాస్ నుంచి అచ్యుతాపురం వరకు నంబర్ ప్లేట్లు లేని లారీలు, అధిక లోడు, ఓవర్ స్పీడు, పెద్ద పెద్ద సౌండ్ హారన్ తో రోడ్డుపై ప్రయాణించిన అధికారులకు ఏమి పట్టనట్లు వ్యవహరించడం చర్చనియమ్స్ గా ఉంది, ఆర్టీవో, మైన్స్, ఆర్ అండ్ బి, పోలీసు శాఖ అధికారులు మౌనం వహించడం వెనక అంతర్యం ఏమిటో ప్రజలకు అర్థం కావడం లేదు, సుమారు 15 అడుగుల వెడల్పు రోడ్డు గల, ఈ పెద్ద లారీలు ప్రయాణంపై రోడ్డు శిథిలమవడం, ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు, ఎడమ చేతి వైపు వేసిన బోర్డర్ పై వెళ్లిన పెద్దపెద్ద సౌండ్లు హారన్ కొడుతూ, ఈ రోడ్డు గుండా చాలామంది మృత్యువాత పడిన, అధికారులకు పట్టించుకోకపోవడం విచారకరమని ప్రజలు వాపోతున్నారు, రోడ్డు భద్రత వారోత్సవాలని అని చెబుతూనే ఈ రోడ్డుపై యాక్సిడెంట్లు, మరియు ట్రాఫిక్ జామ్ తో ప్రజలు అనేక ఇబ్బంది పడుతున్నారు, ఈ పెద్ద లారీలను అనకాపల్లి టు ఎలమంచిలిపై అచ్చుతాపురం పంపించాలని, లేదా అనకాపల్లి టు లంకెలపాలెం అచ్చుతాపురం పంపించాలని ప్రజలు ఎన్నిసార్లు గ్రీవెన్స్, ప్రజావాణిలో, సాక్షాత్తు జిల్లా కలెక్టర్ మునగపాక వచ్చినప్పుడు వినతి పత్రం అందజేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడు, ఈ లారీలపై అధికారులకు ఎందుకంత ప్రేమ అర్థం కావడం లేదు, ఎంతో మంది ప్రాణాలు పోయినా ఆర్టీవో, ఆర్ అండ్ బి, మైన్స్, పోలీస్ శాఖ అధికారులు దృష్టి సారించి నెంబర్ లేని లారీలను, అధికలోడు, ఓవర్ స్పీడ్ ను నియంత్రంచాలని ప్రజలు కోరుతున్నారు, నెలకు ఒకసారి ఒక లారీకి ఫైన్ విధించిన వారికి భయం లేదంటే దానిపై ఎంత లాభం వస్తుందో అర్థమవుతుంది, లారీ డ్రైవర్లు కూడా నిర్లక్ష్యంగా, ఫోన్లో మాట్లాడుతూ, ఉన్న, ఈ రోడ్డుపైన రోజు ప్రయాణం చేస్తున్న లారీలను అదుపు చేయడంలో అధికారులకు ఉన్న ప్రేమ తెలుస్తుందని, ప్రజల విమర్శిస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు మేలుకొని పెద్ద లారీలను ప్రయాణం నిరోధించి, యాక్సిడెంట్లు జరగకుండా చూడవలసిన బాధ్యత ఉన్నత అధికారులేనని అన్నారు.

## తొలకరికి ముందే విత్తనాలు సిద్ధం
### ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు



**రావికమతం, జూన్ 23, మేజర్‌న్యూస్:** రైతులు అవసరాలు తీర్చడంలో తమ ప్రభుత్వం ముందుంటుందని ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు తెలిపారు. మండలంలో టి. అర్జాపురం రైతు సేవ కేంద్రంలో సోమవారం ఆయన విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇ ఖరీఫ్ సీజన్ లో రైతులకు అవసరమైన విత్తనాలను అధికారుల ద్వారా ముందుగానే సేకరించి దానికి అనుగుణంగా రైతు సేవ కేంద్రాల్లో విత్తనాలను సిద్ధం చేశామన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకం లో భాగంగా అర్హులైన రైతులకు ఆర్థిక సాయం చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. సబ్సిడీపై ఆధునిక వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు, పండ్ల తోటల పెంపకానికి రాయితీలు కూడా ఇస్తున్నామని చెప్పారు. సాగునీటి వనరుల అభివృద్ధి కూడా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు రాజాన కొండ నాయుడు సర్పంచ్ మణుగల పాల్గొన, ., మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గూటాల చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మలాడ వైసీపీ కమిటీ ఎన్నిక



**మునగపాక, జూన్ 23, మేజర్‌న్యూస్:** మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చినాయుడు ఆదేశల మేరకు ఉమ్మాలాడ గ్రామం ఎంపీటీసీ సభ్యులుమొల్లేటికృష్ణవేణినారాయణరావు మరియు మొల్లేటి వినోద్ ఆధ్వర్యంలో పార్టీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సమావేశంలో నూతన గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా :మొల్లేటి వరాహ అచ్చినాయుడు,కార్యదర్శి గా :కరోతి వెంకటేష్ కోశాధికారిగా :మొల్లేటి వాసు ఉపధ్యక్షులుగా :పావడ నాగేంద్ర.యువజనవిభాగం,అధ్యక్షులు గా :మొల్లేటి అభిరామ్ కార్యదర్శి గా :కోడి నాయుడుకోశాధికారి,తాడి హేమంత్ మరియు పార్టీ సభ్యులనుఎన్నుకోవడం జరిగింది. దీనిలో పార్టీ పెద్దలు మొల్లేటి శంకర్, పల్లి అప్పలనాయుడు, విల్లూరి సత్తిబాబు, కాండ్రేగుల రామప్పారావు, మంద రాము, సత్తివాడ శ్రీనివాసరావు, మొల్లేటి సత్యనారాయణ, మొల్లేటి నాగార్జున, వీ.టి. బాబు, పల్లి పైడిరాజు,గౌతమ్, మీదున్, మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతని
## కూటమి ప్రభుత్వం నట్టేట ముంచింది



**దేవరాపల్లి, జూన్ 23, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో యువతను కూటమి ప్రభుత్వం నట్టేట ముంచిందని వైఎస్సార్సీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈర్లే అనురాధ విమర్శించారు. ఈ మేరకు దేవరాపల్లి మండలం తారువలో సోమవారం ఆమె స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు కల్పిస్తామని, లేకుంటే నెలకు రూ.3 వేలు నిరుద్యోగ బృతి చెల్లిస్తామని హామి ఇచ్చిన కూటమి సర్కార్ ఏడాది పాలన పూర్తయిన అమలు చేయక పోవడం యువతను మోసగించడమేనని ద్వజమెత్తారు. చంద్రబాబు ప్రభుత్వంపై యువత తీవ్ర ఆగ్రంతో ఉన్నారని, వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద చేపట్టిన 'యువత పోరు' పేరిట చేపట్టిన నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో యువత తరలిరావడమే ఇందుకు నిదర్శనమన్నారు. 2014 ఎన్నికల్లోను ఇదే మాదిరిగా హామిలిచ్చి చంద్రబాబు యువతను మోసగించారని ఆమె ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా ఉద్యోగాలు ఇవ్వక పోగా ఉన్న ఉద్యోగాలను తీసేస్తున్నారని మండిపడ్డారు. మోసపూరిత వాగ్దాలనాలతో వంచించిన కూటమి ప్రభుత్వంపై యువత ఆగ్రహంతో ఉన్నారని, తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె స్పష్టం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేయాలని అనురాధ డిమాండ్ చేశారు.

## తారువలో రైతులకు వరి విత్తనాలు పంపిణీ



**దేవరాపల్లి, జూన్ 23, మేజర్‌న్యూస్:** మండలంలోని తారువ గ్రామంలో రైతులకు వ్యవసాయ శాఖ సిబ్బంది, కూటమి నాయకులు ఆధ్వర్యంలో మాడు గుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ఆదేశాలుతో రాయితీపై వరి విత్తనాలు పంపిణీ చేశారు. తారువ రైతు భరోసా కేంద్రంలో వరి విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ శాఖ సిబ్బంది తెలిపారు. ఖరీఫ్ సీజన్ లో వరిసాగు చేసే రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తున్నమన్నారు. వరి సాగు లో రైతుల కు సూచనలు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తారువ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లు సరోజ శ్రీనివాసరావు , గ్రామ సర్పంచ్ గొంప వరహాలమ్మ, కాలువ డైరెక్టర్ రెడ్డి అశోక్ కుమార్ , టీడీపీ గ్రామ కమిటీ సభ్యులు చిటికల వెంకట్రావు, కైచర్ల సూరిబాబు, రిటైర్ టీచర్ అల్లు ఈశ్వరరావు, గ్రామ రైతులు, అగ్రికల్చర్ అసిస్టెంట్ ముత్యాల బాలు తదితరులు పాల్గొన్నారు.

# 534 బీసీడీకి సీటు లేదు.. 519 ఓసీకి సీటు.!




- రూల్ ఆఫ్ రిజర్వేషన్ అంటే ఇదేనా అని ప్రశ్నిస్తున్న భాదితులు.!
- వెలుగు చూసిన నిజాలు. నిలదీసిన భాదితులు.!
- బిత్తరపోయిన ప్రిన్స్ పాల్. ఇలా ఇంకెన్నోనన్న అనుమానాలు.!

**మెరకముడిదాం జూన్ 23 మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ సీట్లను తప్పుడుగా బర్తీ చేస్తున్నట్లు ఆధారాలు తో సహా గర్భాం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డి వి ఎస్ అరుణ అడ్డంగా దొరికిపోయారు." అయిన వారికి ఆకులు, కాని వారికి కంచాలు " సామెత ను తలపించే విధంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డి వి ఎస్ అరుణ సీట్లు భర్తీ విషయంలో స్థానికులు కు సీటు ఇవ్వకుండా, తమ సొంత ఎజెండాతో వెళుతున్నందున అనర్హులకు సీట్లు, అర్హులకు పాట్లు మిగిలాయని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. స్వయానా మోడల్ స్కూల్ కు కూతవేటు దూరంలో ఉన్న గర్భాం గ్రామానికి చెందిన ఒక విద్యార్థిని కి ఈ చేదు అనుభవం ఎదురైంది. 534 మార్కులు సాధించిన బీసీడి అమ్మాయికి ఎంపీసి గ్రూపు లో సీటు దక్కలేదు, 519 మార్కులు పొందిన ఓసీ వారికి మాత్రం ఎంపీసీ లో సీటు కేటాయించడం జరిగింది. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అంటే ఇదేనా! అని ప్రశ్నిస్తున్నారు. దీంతో ఇంటర్ మీడియట్ సీట్లు భర్తీ విషయంలో ప్రిన్స్ పాల్ వైఖరి తేట తెల్లమైపోయింది. రూల్ ఆఫ్ రిజర్వేషన్ కు స్వస్తి పలికి తన సొంత ఎజెండాతో సీట్లను భర్తీ చేస్తున్నట్లు ఆధారాలు బయటపడ్డాయి. కాగా 519 మార్కులకు ఎంపీసీ ఇవ్వకూడదని కాదు. ఇవ్వచ్చు కానీ ఇక్కడ మెరిట్ విద్యార్థుల కు న్యాయం జరగడం లేదని చెప్పడానికి ఈ ఉదాహరణ చెప్పవలసి వచ్చింది. 534 మార్కులకు తమ అమ్మాయి కి సీటు రాని విషయం తెలిసిన బాధితుల తరపున ఒకరు ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణను నిలదీశారు. ఇలాంటివి ఇంకెన్ని జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి ప్రిన్సిపాల్ సమాధానం చెప్పలేక, బిత్తర మొహం వేసారు. గత్యంతరం లేని పరిస్థితిలో సీటు సరిచేస్తానని హామీ ఇచ్చారు. ఇదొక్కటే సరి చేస్తే కుదరదు. ఇలాంటివి ఇంకెన్ని ఉన్నాయని బాధితులు తరపున ఆ ఒక్కరు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. దీనికి ప్రిన్స్ పాల్ మీ ఒక్కటి మాత్రమే సరిచ్చేస్తానని చెప్పినట్లు తెలుస్తోంది. సీట్లు భర్తీ విషయంలో ప్రిన్స్ పాల్ నిబంధనలకు విరుద్ధంగా వెళుతున్నారని చెప్పప్పుడానికి ఈ ఉదాహారణ చాలదా! అంటూ సీట్లు రాని బాధిత తల్లి, దండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఒక్క ఇంటర్ లోనే ఇలా జరిగితే మరి " బలే గిరాకీ" గా ఉన్న ఆరవ తరగతి సీట్లు భర్తీ విషయంలో ఇంకెన్ని ట్విస్టులు జరిగాయో! యింకా తెలియాల్సి ఉంది. మొత్తం వ్యవహారం బయట పడాలంటే ఆర్టీఐ ద్వారా సమాచారం రాబట్టేందుకు ఒక్కటే మార్గమని పలువురు ఆ దిశగా ఆర్టీఐ అప్లై చేయుటకు సమాయత్తం అవుతున్నట్లు తెలియ వచ్చింది.

### ప్రిన్స్‌పాల్ డివిఎస్ అరుణ స్పందన

ఇంటర్ మీడియట్ లో నిభందనలు విరుద్ధంగా సీట్లు భర్తీ చేయడంపై "మేజర్ న్యూస్ సూర్య విలేకరి" వివరణ కోరగా, లేదు, లేదు అంటూ పొరపాటు జరిగిందని ఒప్పుకున్నారు. సరి చేస్తానని తనను సంప్రదించిన బాధిత విద్యార్థిని యొక్క సంభదీకులకు తెలియజేయడం జరిగిందని వివరణ ఇచ్చారు..

# ఎస్‌బీఐ నూతన బ్రాంచ్ మేనేజరుగా నాగరాజు



**రామభద్రపురం, జూన్ 23, మేజర్ న్యూస్:** స్థానిక ఎస్ బి ఐ నూతన బ్రాంచ్ మేనేజరు గా బొత్స నాగరాజు సోమవారం విధుల్లో చేరారు.బొబ్బిలి ఆర్ఏసీసీ నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. క్యాష్ ఇంచార్జి హరికృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఖాతాదారుల సేవలో ముందంజలో ఉంటానని,ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే వ్యవసాయ రుణాలు,బంగారు ఆభరణాలపై రుణాలు,ఉద్యోగ,పారిశ్రామిక రంగాలకు చెందిన రుణాలతో పాటు గృహ,వాహన,విద్యా రుణాలకు ప్రాధాన్యత నిస్తానని తెలిపారు.అత్యధిక డిపాజిట్లు,జీవిత భీమా పధకాలకు తమ బ్రాంచ్ ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రమేష్,సిబ్బంది లక్ష్మం నాయుడు,ధర్మారావు,శ్రావణి,అరుణకుమారి,ప్రశాంత్, సి ఎస్ పి సత్యారావు పట్నాయక్ పాల్గొన్నారు.




# బొబ్బిలి కోటలో దర్బార్ మహల్లో రక్తదాన శిబిరం



**బొబ్బిలి, జూన్ 23, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే ఆర్. వీ. ఎస్. కే. కే. రంగారావు (బేబీ నాయన) మంగళవారం జన్మదినం జూన్ 24 సందర్భంగా సోమవారం బొబ్బిలి కోటలో దర్బార్ మహల్లో రక్త దాన శిభిరం ఏర్పాటు చేశారు.ఈ మేరకు బొబ్బిలి పట్టణం టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రాజుల అభిమానులు పెద్దయెత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని 210 యూనిట్ల రక్తదానం చేశారు. ఈ రక్తదానంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ ఎమ్మెల్యే బేబీనాయన చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందజేశారు. తదుపరి ఎమ్మెల్యే బేబినాయన ప్రతి ఒక్కరిని పలకరించి, రక్తదానం చేసి ఆపదలో ఉన్న విలువైన ప్రాణాలను కాపాడుతున్నందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇప్పటివరకు 90 సార్లు రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు మింది విజయమోహన్ మాస్టారుని సత్కరించి అభినందించారు.

# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**నెల్లిమర్ల, జూన్ 23, మేజర్ న్యూస్:** విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సిఐ ఎం వెంకటరావు చెప్పారు. నెల్లిమర్ల మండలం సతివాడలోని చంద్రకళాదేవి శారదాదేవి డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఐ యు నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 10వేలు జరిమానా

**రామభద్రపురం, జూన్ 23, మేజర్ న్యూస్:** డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడ్డ మండల పరిధిలోని చిన నేరేళ్లవలసకు చెందిన వ్యక్తికి సాలూరు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో న్యాయమూర్తి సోమవారం 10 వేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేక నిఘా ఉంచామని మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే కేసులు తప్పవని హెచ్చరించారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా కేసులు,శిక్షలు తప్పవని హెచ్చరించారు.

# ఇనాం చెరువులపై ప్రత్యేక చర్యలు

## ఆయకట్టు దార్ల రైతుల ఫిర్యాదుపై స్పందించిన ఎమ్మెల్యే మాధవి



**పూసపాటిరేగ, జూన్ 23, మేజర్ న్యూస్:** ఈ నామ్ చెరువులను ఆక్రమించి అక్రమ కట్టడాలను నిర్వహించిన, ఆ చెరువులను వరకట్టే ప్రయత్నం చేసిన అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి హెచ్చరించారు. భోగాపురం జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉన్న ఎమ్మెల్యే లోకం నాగ మాధవిని నెల్లిమర్ల నియోజకవర్గం చెందిన పలువురు ఇనాం చెరువుల ఆయకట్టు దారుల రైతుల కలిసి చెరువుల ఆక్రమణలపై రైతులు ఎమ్మెల్యేకు సోమవారం ఫిర్యాదు చేశారు. చెరువులను ఆక్రమించడం ద్వారా ఆయికట్టు విస్తీర్ణాలో తగ్గిపోయి ఆయకట్టు కింద ఉన్న భూములను సాగు చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముందు రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఆక్రమణలకు గురైన చెరువుల ఆక్రమణలను నిరోధించి చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగ మాదిగ ముందు రైతులు తమ గోడును వెల్లబోసుకున్నారు. దీనితో స్పందించిన ఎమ్మెల్యే లోకం మాధవి రెవిన్యూ అధికారుల తో ప్రత్యేక సమీక్షలను నిర్వహించి ఆక్రమణలకు గురైన చెరువులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులకు సిఫార్సు చేయనున్నట్లు రైతులకు ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో రైతులు హర్షత్రేఖాలను వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ కాలనీ ఆసుపత్రికి ఎమ్మెల్యే బేబినాయన స్వంత నిధులతో ఇన్వర్టర్ ఏర్పాటు



**బొబ్బిలి, జూన్ 23, మేజర్ న్యూస్:** ఇందిరమ్మ కాలనీలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి ఎమ్మెల్యే బేబినాయన సొంత నిధులతో ఇన్వెర్టర్లు ఏర్పాటు చేశారు. బొబ్బిలి పట్టణం, ఇందిరమ్మ కాలనీలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని కొన్ని రోజుల క్రితం గౌరవ ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రికి సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్న నేపథ్యంలో, విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు జనరేటర్ లేనందున ఇబ్బంది కలుగుతున్న విషయం ఎమ్మెల్యే బేబినాయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ సహకారంతో వీలైనంత త్వరలో జనరేటర్ ఏర్పాటు చేస్తానని తెలిపి, ప్రస్తుతానికి తన సొంత నిధులతో ఇన్వెర్టర్లను ఏర్పాటు చేశారు. అనంతరం సోమవారం ఇన్వెర్టర్లను ఆసుపత్రి సిబ్బంది అందజేసి, వాటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే త్వరలోనే ఇందిరమ్మ కాలనీకి సోలార్ విద్యుత్ వీధి దీపాలు కూడా ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యకరమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లిమర్లలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**నెల్లిమర్ల, జూన్ 23, మేజర్ న్యూస్:** బిజెపి వ్యవస్థాపకులు శ్యామ్ కుమార్ ముఖర్జీ వర్ధంతిని ఆపార్టీ నెల్లిమర్ల కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దేశానికి అనేక సేవలందించారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు గౌరి, రమేష్, శ్రీను పాల్గొన్నారు.




# యువత పోరుకు... పోటెత్తిన నిరుద్యోగ యువత

## – నరసన్నపేట నుండి 300 బైక్‌లతో శ్రీకాకుళం వరకు ర్యాలీ

**నరసన్నపేట, జూన్ 23, మేజర్‌న్యూస్:** నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తావో చెప్పు చంద్రబాబు అంటూ నినాదాలు ప్లకార్డులతో జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ ప్రదర్శన జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ తో పాటు హాజరైన అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు అధిక సంఖ్యలో యువత హాజరై ఉనికి చాటుకున్న యువజన విభాగం శ్రీకాకుళం జిల్లాలో యువత పోరు నిరసన ర్యాలీ కార్యక్రమం విజయవంతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ కూటమి సర్కారుపై నిరసన గళం తెలిపే యువత పోరు కార్యక్రమం శ్రీకాకుళం జిల్లాలో విజయవంతమైంది. అన్ని నియోజకవర్గాల నుండి అధిక సంఖ్యలో యువత స్వచ్ఛందంగా జిల్లా కేంద్రానికి చేరుకుని యువత పోరు నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. చంద్రబాబు నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తావ్ లక్షల ఉద్యోగాలు ఎప్పుడు అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు పట్టుకుని నిరసన ర్యాలీ లో గళం విప్పారు. జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు యువజన విభాగం అధ్యక్షులు యువత పాల్గొన్నారు. ఇదిలా ఉండగా నరసన్నపేట నియోజకవర్గం నుండి సుమారు 300 బైకులతో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో శ్రీకాకుళం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన ఉప అధ్యక్షులు మెంటాడ స్వరూప్ ,జిల్లా యువజన అధ్యక్షులు మార్పు పృద్వి తదితరులు పాల్గొన్నారు.



## ఆఫ్ షోర్ నిర్వాసితులపై ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి

### – నిర్వాసితుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి...



**నరసన్నపేట, జూన్ 23, మేజర్‌న్యూస్:** ఆఫ్ షోర్ నిర్వాసితుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, నిర్వాసితుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈరోజు నిర్వాసితులతో కలిసి జిల్లా గ్రీవెన్స్ సెల్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 18 ఏళ్లు కావస్తున్న ప్రాజెక్టు పని నత్తనడకగా సాగుతోందని ద్వజమెత్తారు. నిర్వాసితులు చాలా రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న కూటమి ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం అన్యాయం అని అన్నారు. రిజర్వాయర్ పనులు ప్రారంభించి చాలా ఏళ్లు గడుస్తున్న, ప్రాజెక్టు అంచనా వ్యయం రూపాయలు 120 కోట్లనుంచి రూపాయలు 55 కోట్ల వరకు పెంచినప్పటికీ, నిర్వాసితులకు చెల్లించవలసిన పరిహారం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. జిల్లాలో ఉన్న మంత్రులు, పలాస,పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే లు జోక్యం చేసుకొని నిర్వాసితులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సమస్య పరిష్కారమయేంతవరకు ఎంతటి పోరాటమైన కొనసాగిస్తామని పిలుపునిచ్చారు. 18 ఏళ్ల నిండిన యువతి, యువకులకు యూత్ ప్యాకేజీ మంజూరు చేయాలని, నిర్వాసితులందరికీ ఇల్లు నిర్మించి ఇవ్వాలని,2013 భూ సేకరణ చట్ట ప్రకారం భూములకు పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. హిరమండలం నిర్వాసితులకు ఇచ్చిన 460 జీవో ప్రకారం పూర్తిస్థాయి ప్యాకేజీ ఇవ్వాలని అన్నారు. నిర్వాసితుల న్యాయమైన సమస్యలు పరిష్కార విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కారం చేయాలని , లేనియెడల భవిష్యత్తులో నిర్వాసితులతో కలిసి మరిన్ని పోరాటాలకు శ్రీకారం చుడతామని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ బయటికి వచ్చి నిర్వాసితుల సమస్యలను పరిష్కారం చేయాలని పిలుపునివ్వగా, డి ఆర్ వో గారు బయటికి వచ్చి నిర్వాసితులతో మాట్లాడి మీ సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్, ప్రభుత్వం దృష్టిలో పెట్టి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సింహాచలం, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం యుగంధర్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి లండ వెంకట రావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శు లు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శిర్ల ప్రసాద్, చీపురుపల్లి గ్రామ సర్పంచ్ ఈశ్వర రావు పెద్ద ఎత్తున నిర్వాసితులు పాల్గొన్నారు.

## ఫ్లై ఓవర్‌తో ప్రయాణికులకు ఇబ్బందులు

### – పరిష్కరించాలని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం.



**జలుమూరు, జూన్ 23, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం రావిపాడు గ్రామస్తులు సర్పంచ్ భారతి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు గ్రీవెన్స్ లో వినతిపత్రం అందించారు. తమ సమీప గ్రామంలో గల తిలారు రైల్వే స్టేషన్ కు చేరుకునేందుకు ప్రధాన మార్గమైన రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మించడం, ఇటీవల ప్రారంభించడంతో శ్రీముఖలింగం, పాతపట్నం ప్రాంతాలకు వెళ్లే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫ్లైఓవర్ మీదగా బస్సులు ప్రయాణం చేయడం వల్ల స్టేషన్కు రావలసిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆ ఫిర్యాదుల పేర్కొన్నారు.సుమారు ప్రతినిత్యం 3,000 మంది వివిధ ప్రాంతాల నుండి తిలారు రైలు నిలయానికి చేరుకుంటారని, వారి ఇబ్బందులను గమనించి సమస్య పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ అందించారు. సుమారు రెండు కిలోమీటర్ల దూరం ఫ్లైఓవర్ బ్రిడ్జ్ వరకు ప్రయాణించవలసి వస్తుందని, సమస్యను అర్థం చేసుకుని బస్సులను ఫ్లైఓవర్ కింద భాగంలో వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## డయేరియా రహిత సమాజాన్ని సాధించుటకు కృషి చేయాలి

### జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు



**శ్రీకాకుళం, జూన్ 23, మేజర్‌న్యూస్:** డయేరియా రహిత సమాజాన్ని సాధించుటకు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో స్టాప్ డయేరియా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 నుండి జూలై 31వరకు ఇంప్లిమెంటేషన్ పేజ్-2లో భాగంగా డయేరియా నివారణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. అనిత మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీచేశామన్నారు. ముఖ్యంగా ఐదు ఏళ్లలోపు చిన్నారులలో అతిసారవ్యాధి ప్రబలకుండా, తగుజాగ్రత్తలు తీసుకోవాలని, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, జింక్ ట్యాబ్లెట్స్ను ప్రతీ ఇంటికి పంపిణీ చేసినట్లు వివరించారు. పంచాయితీరాజ్ శాఖ సమన్వయంతో నీటి నాణ్యత పరీక్షలు చేయుట, ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్ చేపట్టడమైనదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఇమ్యునైజేషన్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలక్టర్ డి.పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ వేణుగోపాల్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా? రామ్స్ పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన సత్యవరం విద్యార్థి..



**నరసన్నపేట, జూన్ 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ధనుష్ ఒంగోలు ట్రిబుల్ ఐటీ కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఓకుల రత్నమాల తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కేశవరావు, లక్ష్మణరావు ఉపాధ్యాయ బృందం ధనుష్ ను అభినందించారు.

## 23 నుండి 28 వరకు మీజిల్స్ రుబెల్లా స్పెషల్ డ్రైవ్

### జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు




**శ్రీకాకుళం, జూన్ 23, మేజర్‌న్యూస్:** మీజిల్స్ రూబెల్లా స్పెషల్ డ్రైవ్ జూన్ 23 నుండి జూన్ 28 వరకు జిల్లా వ్యాప్తంగా ఇమ్యూనైజేషన్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు వెల్లడించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో 2వ విడత మీజిల్స్ రుబెల్లా నిర్మూలనా కార్యక్రమం బ్యానర్ ను ఆవిష్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. అనిత మాట్లాడుతూ మీజిల్స్ రుబెల్లా స్పెషల్ డ్రైవ్లో భాగంగా జూన్ 23 నుండి జూన్ 28 వరకు జిల్లా వ్యాప్తంగా ఇమ్యునైజేషన్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలక్టర్ డి.పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ వేణుగోపాల్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా? రామ్స్, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు సమావేశంలో ఎంఎల్ఏ..



**నరసన్నపేట, జూన్ 23, మేజర్‌న్యూస్:** అమరావతి, వెలగపూడి సచివాలయం, ప్రాంగణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కేంద్ర పౌర విమాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలిసి నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి , ఆంధ్రప్రదేశ్ కళింగకార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణంనాయుడు ,ఐ,పి,ఎస్, క్రిపంద తిరుపతి ఉజ్వల నియోజకవర్గ విజన్ డాక్యుమెంటరీ టీం సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ సమ్మెను విజయవంతం చేయండి ఏ. ఐ.ఎస్.డబ్ల్యూ ఎఫ్



**గాజువాక, జూన్ 23, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జులై 9 న జరిగే జాతీయ సమ్మె లో కార్మిక వర్గం పాల్గొని విజయ వంతం చేయాలని ఆలిండియా స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏ. ఐ.ఎస్ డబ్ల్యు ఎఫ్) పిలుపు నిచ్చింది. బొక్కారో స్టీల్ సిటీ లో ఫెడరేషన్ సమితి సమావేశం జరిగింది.

ఈ సమావేశం ఫెడరేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు రామేంద్ర కుమార్ , డి. ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమ లను ప్రైవేటీకరిస్తూ , కార్మిక వర్గ హక్కులను హరించి వేస్తున్నదని విమర్శించారు. దేశంలో అనేక పరిశ్రమలు ను ఇప్పటికే నిర్వీర్యం చేసిందని అన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నూటికి నూరు శాతం అమ్మా లనే కేంద్రం కుట్రలు పన్నుతున్న దని అన్నారు.

ఉక్కు లో వేతన సవరణ జరగక కార్మిక వర్గం ఇక్కట్లకు గురి అవుతున్న దని అన్నారు . స్టీల్ ప్లాంట్ కు ఐ రన్ ఒర్ గనులు కేటాయించాలని డిమాండ్ చేసారు. జులై 9 న జరిగే జాతీయ సమ్మె లో కార్మిక వర్గం పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశం లో విశాఖ ఉక్కు నుంచి నాయకులు కె.ఎస్ ఎన్ రావు ,జె.రామ కృష్ణ, ఎస్. మోహన్ బాబు, దొక్కా నర్సింగరావు పాల్గొన్నారు

## మెడి కవర్‌లో బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ విజయవంతం




**ఆరిలోవ, జూన్ 23, మేజర్‌న్యూస్:** హెల్త్ సిటీ లోగల మెడి కవర్ ఆసుపత్రిలో గత సంవత్సరం ప్రవేశ పెట్టిన బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ ఆపరేషన్లు 90 శాతం విజయవంతం అవుతున్నాయని మెడికవర్ ఆసుపత్రి మెడికల్ అంకాలజీ చీఫ్ కన్సల్టెంట్ డాక్టర్. రామవత్ దేవ్ పేర్కొన్నారు. సోమవారం మెడికవర్ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన .తమ ఆసుపత్రిలో నెలకొల్పిన అత్యాధునిక బిఎంటి యూనిట్ ప్రారంభమైన ఒక్క సంవత్సరంలోనే 30 బోన్ మేరో ట్రాన్స్ ప్లాంట్ ఆపరేషన్లను విజయవంతంగానిర్వహించామన్నారు. ఇప్పటివరకు, ఇలాంటి ట్రాన్స్ప్లాంట్ల కోసం రోగులు సిఎంసి వెల్లూరు, ఎయిమ్స్ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు ఈ సేవలన్నీ విశాఖపట్నంలోని తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఫాన్కోని అనీమియాతో బాధపడుతున్న ఓ చిన్నారికి విజయవంతమైన హాప్లో ట్రాన్స్ ప్లాంట్ తర్వాత డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అంకాలజీ కన్సల్టెంట్, క్లినికల్ హీమటాలజీ డాక్టర్ సాహిత్య, డా ప్రవీణ్- క్రిటికల్ కేర్, పెయిన్ మేనేజ్ మెంట్, అనస్థీషియాలజీ, డా. ఆచార్య రీజినల్ ఆపరేషన్స్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి

### – టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నతమైన, విలువలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. ఐక్యరాజ్య సమితి ప్రజాస్వామ్య దినోత్సవంను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అందిస్తున్న సర్వేపల్లి రాధాక్రిష్ణ విద్యామిత్ర కిట్లను భీమిలి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించారు. భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గంటా నూకరాజు చేతులమీదుగా విద్యార్థులకు కిట్లను అందించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న కూటమి సర్కార్ విద్యా వ్యవస్థ మెరుగుకు విశేష కృషి చేస్తుందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం కారణంగా దారితప్పిన విద్యా వ్యవస్థను మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ ఒక ఛాలెంజ్ గా తీసుకొని ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టారని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంలో నారా లోకేష్ పాత్ర అమోఘమని అన్నారు. అందులో భాగంగానే 16 వేలకు పైగా ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేస్తున్నారని అన్నారు. అంతే కాకుండా ప్రతీ ఏడాది డిఎస్సీ ద్వారా టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని అన్నారు. నాణ్యమైన విద్యా కిట్లతో పాటు మధ్యాహ్నం భోజనం పథకంలో విద్యార్థులకు సన్నబియ్యం ద్వారా ఆహారాన్ని అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. ప్రతీ ఒక్క విద్యార్థి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టాలని, తల్లిదండ్రులకు, విద్యను నేర్పే ఉపాధ్యాయులకు, ఉన్న ఊరికి మంచి పేరు తీసుకు రావాలని గంటా నూకరాజు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. రమణ, ఇంచార్జ్ ఉపాధ్యాయులు జి. ప్రభాకర్, విద్యా కమిటీ చైర్మన్ శారద మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరవు నాగరాజు, సంకురుభుక్త జోగారావు, జలగడుగుల మురళి, కుప్పిల గురుమూర్తి, రాజగిరి రమణ, నెక్కెళ్ళ వెంకటరావు, వియ్యపు పోతురాజు, కె. ఎస్. ఆర్. కృష్ణారావు , వాసుపల్లి వంశీ మరియు పాఠశాల ఉపాధ్యాయులు రాధా కుమారి, హైమావతితో పాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వివిధ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు వినతి

**భీమునిపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం మండలంలో వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం అధికారులకు వినతిపత్రాలను వినియోగ దారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు వినతి పత్రాలు అందించారు. ఈ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు కె.ఎస్. నాయుడు



పి.రాజేంద్ర ప్రసాద్ వర్మలతో కూడిన బృంద సభ్యులు పిన్నింటి ఎర్రయ్యరెడ్డి. టి.భీమా రావు. ఏం.ఆనందరావు. బొట్ట సూరిబాబు, ఎమ్.సూర్య శ్రీనివాస్, ఎల్.ఆది నారాయణ లు పాల్గొన్నారు. తహసీల్దార్ రామారావు కి ఆర్డీవో నూపరిం డెంట్ మనోరంజని గార్లకి రేషన్ లో వెలి ముద్రలు పడనివారికి నేరుగా రేషన్ ఇవ్వాలని, రేషన్ దుకాణాలలో సరుకుల పట్టికలు పెట్టాలని, ఫుడ్ కమిటీ లలో తమ సంఘానికి ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఎంపిడిఓ నర్సింహారావుకి తల్లికి వందనం కోసం సచివాలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని అర్హులందరికీ అందేలా చూడాలని కోరారు. జోనల్ కమీషనర్ అయ్యప్పనాయుడు కి ఇచ్చిన వినతి పత్రంలో జమ్మి చెరువు పార్కు బీచ్ పార్క్ లలో వాచ్ మెన్ లను నియమించాలని పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ వినతులపై సత్వర చర్యలు తీసుకుంటామని అధికారులు వినియోగ దారుల సంఘ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

## భూమి వివాదంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఆనందపురం, జూన్ 23, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం, గొట్టిపల్లి గ్రామంలో భూవివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. రెవెన్యూ సర్వే నెంబర్ 102-3లోని భూమిపై గత కొన్ని సంవత్సరాలుగా వివాదం కొనసాగుతుండగా, అసలు భూ యజమానులు తమ హక్కును రక్షించుకునేందుకు పోరాడుతున్నారు. దీనిపై సోమవారం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. చందక గ్రామానికి చెందిన దొంతల వీరప్ప, అప్పలనాయుడు, తమ్మన్న, సిరిపురపు రామారావు, సూరీడు తదితరులు సర్వే నెంబరు 102/3లో భూమిని దశాబ్దాలుగా సాగుచేస్తూ పన్నులు చెల్లిస్తూ వస్తున్నారని తెలిపారు. 1969లో తీసుకున్న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల ఆధారంగా తమకు భూమిపై పూర్తి హక్కు ఉన్నదని వారు పేర్కొన్నారు. అయితే 2016లో కొంతమంది ఇతరులు తప్పుడు డాక్యుమెంట్లు చూపిస్తూ భూమిపై హక్కులు కలిగి ఉన్నట్లు కోర్టు నుండి తాత్కాలికంగా స్టే (ఇంజంక్షన్) పొందినట్లు పేర్కొన్నారు. అనంతరం అసలైన యజమానులు కోర్టులో కేసులు వేయగా, ప్రస్తుతం విచారణలో ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులు ఇటీవల ఎటువంటి నోటీసులు లేకుండా, వారి డాక్యుమెంట్లు పరిశీలించకుండానే కొన్ని భాగాలకు విడిగా ఎల్పియం లు (ల్యాండ్ ప్యార్సెల్ మ్యాప్) మంజూరు చేయడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకా కుండా, సర్వే నెంబర్ 102-3లో ఉన్న స్మశాన వాటిక, చెరువు వంటి పబ్లిక్ ప్రాపర్టీలను కూడా అధికారికంగా గుర్తించకుండా మంజూరు చేయడం అన్యాయమని వారు పేర్కొన్నారు. ఇప్పటికే ఇచ్చిన విడిపడిన ఎల్ పి ఎం లను రద్దు చేయాలని, మొత్తం 9.81 సెంట్ల భూమిని కోర్టు తేలే వరకు డిస్ప్యూట్ జోన్‌గా ఉంచాలని జిల్లా కలెక్టర్కు వినతి పత్రంలో పేర్కొన్నారు.


## మురుగునీరుతో స్థానికులు ఇబ్బందులు

### – పట్టించుకోని జీవీఎంసీ అధికారులు



**ఆరిలోవ, జూన్ 23, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 12వ వార్డు పెదగదిలి మూడో వీధిలో మురుగునీరు రోడ్డుపై ప్రవహించడంతో అక్కడ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. గత నాలుగు రోజులుగా రోడ్డుపైనే మురుగునీరు ప్రవహిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు కారణంగా భరించలేని దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో నిల్వ ఉన్న మురుగునీరు కారణంగా అక్కడ ప్రాంత ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలంటూ పలుమార్లు స్థానిక నాయకులు, సంఘ నాయకులు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగు నీరు సమస్యను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆశగా ఎదురుచూస్తున్నారు.

## కె. జి. బి. వి. విద్యార్థిని కొక్కిరి మేఘన ఐఐఐ టి లో సీటు సాధించింది



**భీమునిపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం మండలం గొల్లలపాలెం లో ఉన్న కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయంలో 2024 -25 సంవత్సరంలో 10 వ తరగతిలో 570/600 మార్కులు సాధించిన కొక్కిరి మేఘన మధ్య తరగతి కుటుంబానికి చెందిన బాలిక.ఆమె శ్రీకాకుళం జిల్లా ఐఐఐటి లో సీటు సాధించింది. ఈమె తల్లిదండ్రులు మురళి ఆటో డ్రైవర్,తల్లి లక్ష్మి గృహిణి . భవిష్యత్తు లో సాఫ్ట్వేర్ అవ్వాలని తన కోరిక. ఐఐఐటి లో సీటు సాధించిన మేఘన ను డి.ఈ.ఓ. ప్రేమ్ కుమార్, ఏపీసీ చంద్ర శేఖర్ రావు, జి సి డి ఓ శ్రీదేవి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కుమార్, అభినందించారు. ప్రిన్సిపాల్ శ్రీమతి గంగా కుమారి , సిబ్బంది సంతోషాన్ని వెలిబుచ్చారు.

## శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రకు మేయర్‌కు ఆహ్వానం



**విశాఖపట్నం, జూన్ 23, మేజర్ న్యూస్ :** శ్రీ జగన్నాథ స్వామి వారి కళ్యాణం మరియు రథయాత్రకు నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు శ్రీ జగన్నాథ స్వామి దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి టి. రాజగోపాల్ రెడ్డి ఆహ్వాన పత్రికను జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్లో సోమవారం అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖపట్నంలో జూన్ 27న నిర్వహించే శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర పాల్గొనేందుకు ఆహ్వానం అందిందని మేయర్ తెలిపారు. విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకంగా, ఘనంగా నిర్వహించనున్న శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర ఎంతో భక్తి శ్రద్ధలతో జూన్ 27 నుండి జూలై 7 వరకు జరుగునని, ఈ కార్యక్రమానికి వేలాదిగా భక్తులు స్వామి వారి రథయాత్రలో పాల్గొంటారని ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు ఆధ్యాత్మిక శోభతో నిర్వహించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారికి మేయర్ సూచించారు.

## డేటా సైన్స్‌లో కృత్రిమ మేథపై ఎఫ్‌డిపి





**విశాఖపట్నం, జూన్ 23, మేజర్ న్యూస్ :** డేటా సైన్స్ మరియు కంప్యూటర్ విజన్‌లలో కృత్రిమ మేధ ఆవిష్కరణలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి, ఎన్ఐటి వరంగల్ మరియు కేంద్రప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజి విభాగం సంయుక్తంగా ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ కార్యక్రమాన్ని (ఎఫ్‌డిపి) సోమవారం తేది:23-06-2025న నిర్వహించాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన ఎన్ఐటి వరంగల్ మిషన్ లెర్నింగ్ ఆల్గరిథమ్స్ నిపుణుడు ప్రొఫెసర్ జె.రవికుమార్ మాట్లాడుతూ డేటా ఆధారిత సాంకేతిక విప్లవంలో నిపుణులైన మానవ వనరులను తయారు చేయడానికి ఎఐఎమ్ఎల్ వంటి అంశాలను సిలబస్‌లో చేర్చాలని సూచించారు. కృత్రిమ మేధ ఆధారంగా భవిష్యత్తులో సాంకేతిక ప్రగతి సాధించవచ్చునని ఆయన పేర్కొన్నారు. వివిధ ఇంజనీరింగ్ విభాగాల మధ్య సమన్వయంతో కృత్రిమ మేధపై సంయుక్త అధ్యయనాలు చేపట్టాలని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థులను భవిష్య అవసరాలకు తగిన విధంగా సిద్దం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఎఫ్‌డిపి కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజి డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్, సిఎస్ఇ కోర్సుల డీన్ ప్రొఫెసర్ ఎస్.అరుణ్‌కుమార్, సిఎస్ఇ విభాగం అధిపతి డాక్టర్ జి.లక్ష్మిశ్వరి, కృత్రిమ మేధ మరియు డేటా సైన్స్ విభాగం అధిపతి డాక్టర్ కె.నవీన్ కుమార్, కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ రాజమణి పాల్గొని ప్రసంగించారు. ఆరు రోజుల పాటు జరిగే ఈ ఎఫ్‌డిపి కార్యక్రమంలో జనరేటివ్ ఎఐ, కంప్యూటర్ విజన్‌లో కృత్రిమ మేధ ఆవిష్కరణలు, ఎక్స్‌ప్లైనబుల్ ఎఐ వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 77 వినతులు



**విశాఖపట్నం, జూన్ 23, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కు 77 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో అదనపు కమీషనరు డి.వి. రమణమూర్తి తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 77 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 15, 3వ జోన్ కు 14, 4వ జోన్ కు 11, 5వ జోన్ కు 06, 6వ జోనుకు 10, 8వ జోన్ కు 12, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 09 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ అండ్ అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 06, ప్రజారోగ్య విభాగమునకు 04, పట్టణ ప్రణాళిక విభాగమునకు 49, ఇంజినీరింగు విభాగమునకు 10, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 03 కలిపి మొత్తంగా 77 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర్ రావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, డీసీఆర్ ఎస్. శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజనీర్లు గోవిందరావు, పి.వి.వి. సత్యనారాయణ రాజు, కె.వి.ఎన్ రవి, సంపత్ కుమార్, కె .శ్రీనివాసరావు, కృష్ణారావు, డి డి హెచ్ ఎం. దామోదర రావు, యు సి డి - ప్రాజెక్ట్ ఆఫీసర్ డి. లక్ష్మి, డిపిఓ ఎల్ సురేష్, సివిఓ డాక్టర్ ఎన్. కిషోర్, డీసీపీ హరిదాస్, ఏసీపీ లు తిరుపతిరావు, రామలింగేశ్వర రెడ్డి, వెంకటేశ్వరరావు, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, ఆర్ఎఫ్ఓ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార శాఖ రెగ్యులర్ డీడీగా కె. సదారావు బాధ్యతల స్వీకరణ



**విశాఖపట్నం, జూన్ 23, మేజర్ న్యూస్ :** సమాచార పౌర సంబంధాల శాఖ, విశాఖపట్టణం రెగ్యులర్ డీడీగా కె. సదారావు బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇప్పటి వరకు నెల్లూరు డీడీగా సేవలందించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా విశాఖపట్టణం ఉప సంచాలకులుగా నియమితులయ్యారు. ఈ మేరకు ఇప్పటి వరకు ఇన్చార్జి డీడీగా వ్యవహరించిన డి. రమేశ్ నుంచి సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. సంబంధిత పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్ ను మురళీనగర్ లోని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వచ్చారు. సదారావు నియామకం పట్ల సమాచార శాఖ ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు ఈ స్థానంలో ఇన్చార్జి డీడీగా వ్యవహరించిన డి. రమేశ్.. ఎస్.ఐ.సి. ఏడీగా తన పూర్వ విధులకు వెళ్లిపోయారు.

## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు



**విశాఖపట్నం, మేజర్ న్యూస్ :** అఖండ భారతావని కోసం ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ, జన సంఘ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి విశాఖ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు షేక్ నూర్ భాషా షరీఫ్ అన్నారు. యాంతోనీ నగర్ మండల అధ్యక్షుడు డి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ వర్ధంతిని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షేక్ నూర్ భాషా షరీఫ్ హాజరయ్యారు. ముందుగాడాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బూత్ ప్రెసెంట్ డి విజయలక్ష్మి , డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ గిరిజ తోపాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## రామకృష్ణ థియేటర్ వెంటనే కూల్చి వేయాలి



**విశాఖపట్నం , మేజర్ న్యూస్:** విశాఖ పాత నగరం బౌరాడా రోడ్‌లోని రామకృష్ణ పిక్చర్ ప్యాలెస్‌పై హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయడంలో జి.వి.ఎం.సి నిర్లక్ష్యం పట్ల మేయర్ పీలా శ్రీనివాస్ కి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అందజేశారు. రామకృష్ణ పిక్చర్ ప్యాలెస్ వారసుడు వేగి రాధాకృష్ణ తో కలిసి మేయర్ ను కలిశారు . హైకోర్టు తీర్పును అమలు చేయాలని కోరారు. జి.వి.ఎం.సి మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ అందుబాటులో లేకపోవడం తో మేయర్ ను బివి రామ్ కలిశారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మాట్లాడుతూ హైకోర్టుకి తీర్పు వచ్చి సంవత్సరంన్నర కాలం గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. శిధిలావస్థలో ఉన్న రామకృష్ణ థియేటర్ కూల్చివేసి న్యాయంగా వేగి రాధాకృష్ణ కి రావాల్సిన ప్రాపర్టీని అప్పు చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారుల పై కూడా చర్యలు తీసుకోవాలని హైకోర్టు తీర్పు చెప్పింది అన్నారు. ప్రస్తుతం అది ఆక్రమణ ఉందన్నారు. వేగి రాధాకృష్ణ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ ఏసిపి దేవకుమార్, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ లంచాలు తీసుకుని అమలు చేయలేదని తెలిపారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 383 వినతులు



**విశాఖపట్నం, జూన్ 23, మేజర్ న్యూస్ :** కలెక్టరేట్లో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల ఎ ్ రి ష ా ్క ం ్ వేదిక(పీజీఆర్ఎన్)కు వివిధ సమస్యలపై ప్రజల నుంచి 383 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 115 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 28, జీవీఎంసీకు సంబంధించి 94 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 146 వినతులు వచ్చాయి. జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, డిప్యూటీ కలెక్టర్లు శేషశైలజ, మధుసూధన్ రావు, చీఫ్ సిటీ ప్లానింగ్ ఆఫీసర్ ప్రభాకర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, మండల కార్యాలయాలలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (%ూ+=ూ%) కార్యక్రమంలో అర్జీదారులు 1100 కాల్ సెంటర్కు ఫోన్ చేసి తమ ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవచ్చని, అదేవిధంగా ఏమైనా సందేహాలు ఉంటే అడగవచ్చని, కొత్త ఫిర్యాదులు కూడా నమోదు చేయవచ్చని డీఆర్వో తెలిపారు. పీజీఆర్ఎస్ లో వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సుపరిపాలన సమీక్షలో పాల్గొన్న కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 23 (మేజర్ న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతిలో జరిగిన ఎన్డీఏ కూటమి ఏడాది సుపరిపాలన సమీక్ష సమావేశంలో కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొని నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ మాధవరెడ్డి, పలువురు అధికారులు గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం గురించి వివరించారు. అలాగే వచ్చే నాలుగేళ్లలో చేపట్టాల్సిన పనులను ముఖ్యమంత్రికి విన్నవించారు.

## జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సమస్యలు పరిష్కరించాలి



**పార్వతీపురం, జూన్ 23, మేజర్ న్యూస్ :** ఉమ్మడి విజయ నగరం జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ ఉద్యోగుల యూనియన్ (పిఎసిఎస్) అధ్యక్షులు ఆర్ సత్యారావు, ఎఐటియుసి పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి డిఆర్ఓ హేమలత కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో 35 సహకార సంఘాలు ఉన్నాయని అందులో సుమారుగా 102 మంది వివిధ హోదాలలో పనిచేస్తూ రైతులకు అవసరమైన పరపతి , ఎరువులు రైతులు పండించిన పంటనుప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తూ రైతులను దళారులనుండి కాపాడుతున్నారని కానీ వారి పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు. ముఖ్యంగా పార్వతీపురం మన్యం జిల్లా సహకార అధికారి సంఘాలలో పనిచేస్తున్న సిబ్బందికి మార్చి 31 2024 ది వరకు జీతాలు ఏవైతే ముగ్గురు సభ్యుల కమిటి గతంలో నిర్ణయించారో అవే జీతాలు తీసుకున్నారని, ప్రస్తుతం ఉన్న డిసిఓ అఫీషియల్ పర్సన్ ఇంచార్జిలు వచ్చిన తరువాత డిసిఓ మౌలిక ఆదేశాలతో వారి యొక్క జీతాలను జీతాలుగా కాకుండా అడ్వాన్సులుగా ఇస్తున్నారన్నారు. మార్చి 31 2024 వరకు ఉన్న జీతాలను సర్-చార్జ్ చేయమని అందరికి ఆదేశాలు జారీ చేసియున్నారని కావున వారికి న్యాయం చేయవలసినదిగా కోరుచున్నా మన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు జి. పాండురంగారావు, సిరిపురపు నారాయణరావు, హరీష్, పి. నాగభూషణరావు, గొర్లి చంటి, సింహాద్రి కిరణ్ అధిక సంఖ్యలో జిల్లాలోని పిఎసిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## చివర భూమి వరకు నీరు అందించే ప్రణాళిక



**కురుపాం, జూన్ 23, మేజర్ న్యూస్:** కురుపాం నీటిపారుదల సబ్ డివిజన్ పరిధిలో గల రిజర్వాయర్లు కు సంబంధించి వచ్చే ఖరీఫ్ సీజన్లో చివర భూమి వరకు నిరంధించే ప్రణాళికను రూపొం దిస్తున్నట్లు సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్ అన్నారు సోమవారం సబ్ డివిజన్ కార్యాలయంలో నీటి సంఘం అధ్య క్షులతో సబ్ డివిజన్ సంబంధించి ఇంజనీర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు వచ్చే ఖరీఫ్ సీజన్లో తమ పరిధిలో గల రిజర్వాయర్లకు పేరుకు పోయిన పూడికలు తీయించి చివర భూమి వరకు నీర అందించేందుకు ఒక ప్రణాళికను రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులతో పాటు ఒట్టి గెడ్డ రిజర్వాయర్ ఇంజనీర్ రఘు, రవి అలాగే మొండెంకల్ ,కురుపాం ఏఈ శంకర్రావు ఒట్టిగడ్డ రిజర్వాయర్ అధ్యక్షులు సత్యం నాయుడు నీటి సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.




## పేదలు, దళిత, గిరిజనులు సాగుచేస్తున్న భూములకు పట్టాలివ్వాలి



**సీతానగరం జూన్ 23 మేజర్ న్యూస్:** మండలంలో పేదలు దళితులు గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని ఏపీ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కమిటీసభ్యులు చందనపల్లి కృష్ణారావు డిమాండ్ చేశారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో తామరకండీ. రేపటి వలస. బగ్గం దొర వలస గ్రామాలకు చెందిన దళిత గిరిజన సంబంధించిన రైతులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ బగ్గందొరవలసలో 22 దళిత గిరిజన కుటుంబాలకు1972 లో సర్వే నెంబరు .1నుండి 20 వరకు సుమారు 16 ఎకరాలు భూమికి 'డి' పట్టాలుఇచ్చారని, అవి అందుబాటులో లేనందున రీ సర్వే చేసి వారసులకు పట్టాలు మంజూరు చేస్తామని 2007 భూ పోరాట సందర్భంగాఅప్పటి తహసీల్దార్ సుదర్శన్ దొర ప్రభుత్వం తరుపున హామీ ఇచ్చారు. వారసులు అయిన వారి పిల్లలు, మనవళ్లకు పట్టాలుచ్చి ,ఈ భూ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి వెంటనే రీ సర్వే జరపాలని ఉచితంగా మొక్కలు పంపిణీ చేయాలి.తామర కండి కొండ, గుచ్చిమి పోరంబోకు డి పట్టాసాగు చేస్తున్న దళితులుకి సర్వే జరిపి పట్టాలు లేని వారి వారసులకి పట్టాలి ఇవ్వాలి గిరిజన గ్రామాలు రేపటి వలస, తాండ సీతారాంపురం చిన్నారాయుడిపేట, పోడు సాగు చేస్తున్న వారికి పోడు పట్టాలు ఇవ్వాలి. పేదల భూ సమస్యలు పరిష్కారం కోసం రెవిన్యూ అధికారులు కృషి చేయాలని లేని యెడల దశల వారి పోరాటాలకు పేదల తరపున వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ ఉమామహేశ్వరరావు కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, సిఐటియు మండల కన్వీనర్ గవర వెంకటరమణ, భూ సాగుదారులు మిరియాల నాగరాజు, మిరియాల మురళి, తోట లక్ష్మం, సురాపాటి దాసు, యస్, అబ్రహం, యమ్మల అమ్మడమ్మ, ఎం,అరుణ, ఎస్ గంగ తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురం జిల్లా కేంద్రంలో 'యువత పోరు' భారీ సక్సెస్



**పార్వతీపురం, జూన్ 23, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం తక్షణమే నిరుద్యోగ భృతి చెల్లించడంతో పాటు 20లక్షల ఉద్యోగాలు కలించాలి అని నినదిస్తూ భారీ ర్యాలీ నిర్వహణపార్వతీపురం అర్బన్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయినా మేనిఫెస్ట్ లో చెప్పిన ప్రకారం నిరుద్యోగులకు ఇస్తామన్న 3,000 నిరుద్యోగ భృతితో పాటు ఇస్తామన్న 20లక్షల ఉద్యోగాలు ఇవ్వక పోగా, అటు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయకుండా పోయిన కూటమి ప్రభుత్వంనీ నిలదీస్తూ జిల్లా వైసిపి యువజన విభాగం ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలో గల వైయస్ఆర్ విగ్రహం వద్ద నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా యువత పోరు నిరసన కార్యక్రమం నిర్వహించడంతో పాటు జిల్లా రెవిన్యూ అధికారిని హేమలత కి వినతిపత్రం అందచేసి నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు న్యాయం చేయాలని, ప్రభుత్వం తక్షణం అమలు చేశాలా చర్యలు తీసుకోవాలని వైసిపి యువజన విభాగం తరుపున కోరడం జరిగినది.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా యూత్ ప్రెసిడెంట్ శరత్ బాబు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వైసిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నిరుద్యోగ యువతీ యువకులు, విద్యార్థులు పక్షాన నిలబడి ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని నిరుద్యోగ భృతి తో పాటు ఉద్యోగ కల్ప కల్పించాలని కోరుతూ ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినపత్రం సమర్పించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని మేనుకోండి నేర్పించిన పార్వతిపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జోగారావు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాడు మేనిఫెస్టో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఇప్పటికే గత ఏడాది కాలంగా నెలకు 3000 చొప్పున 36,000 నిరుద్యోగ భృతి బాకీ పడ్డారు అని, అలానే 20లక్షల ఉద్యోగాలు కల్పించాలని, తీసిన ఉద్యోగాలు ఇప్పించాలని వైసిపి తరుపున రాష్ట్ర వ్యాప్తంగా నేడు యువత పోరు కార్యక్రమం ద్వారా డిమాండ్ చేయడం జరుగుతుంది అని తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదములు తెలుపుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో పార్వతీపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు నగిరెడ్డి శరత్ బాబు, కురుపాం నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ పల్లా అనంత నాయుడు, పార్వతీపురం నియోజకవర్గం యూత్ వింగ్ ప్రెసిడెంట్ కోరాడ శేఖర్, పార్వతీపురం టౌన్ యూత్ ప్రెసిడెంట్ బి ఎస్ సంతోష్ కుమార్, పార్వతీపురం రూరల్ యూత్ ప్రెసిడెంట్ ఉరిటి అప్పలనాయుడు, సీతానగరం యూత్ ప్రెసిడెంట్ దాసరి కిషోర్, బలిజిపేట యూత్ ప్రెసిడెంట్ రణదేవ్ లక్ష్మణరావు, పార్వతీపురం నియోజకవర్గం స్టేట్ యూత్ జాయింట్ సెక్రటరీ ముగడ జగన్ మోహన్ రావు, కురుపాం నియోజకవర్గం స్టేట్ యూత్ సెక్రటరీ నిమ్మక గోపాల్, కురుపాం నియోజకవర్గం స్టేట్ యూత్ జాయింట్ సెక్రటరీ షైక్ నిషార్, సాలూరు నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ పొటంగి అచ్యుతరావు, పాలకొండ నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ పొట్నూరు లక్ష్మణ రావు లతో పాటు నిరుద్యోగ యువతీ యువకులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదం నుండి బయటపడ్డ మూలిగూడ బస్సు



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 23,(మేజర్ న్యూస్):** కురుపాం మండల పరిధిలో గల రంగుపురం గ్రామ సమీపంలో ఉన్న మలుపు వద్ద రెండు బస్సులు మధ్య పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ మేరకు సోమవారం ఉదయం 10 గంటల సమయంలో బీరుపాడు నైట్ హాల్ట్ బస్సు, బీరుపాడు నుండి పార్వతీపురం వెళుతుండగా, అదే సమయంలో పార్వతీపురం నుండి మూలిగూడ వెళ్తున్న బస్, రంగుపురం గ్రామ సమీపంలో వున్న మలుపు వద్ద రెండు బస్సులు తప్పించుకుని వెళ్లాలనుకునే సమయంలో రహదారి ఇరువైపులా పెద్ద పెద్ద తుప్పలు ఉండటంతో, పార్వతీపురం నుండి మూలిగూడ వెళ్తున్న బస్సు అదుపుతప్పి రోడ్డు అంచులకు పూర్తిగా ఒరిగి పోయింది.దీనిని గమనించిన బీరుపాడు బస్ డ్రైవర్ తన చాకచక్యంతో ప్రయత్నించి ప్రమాదం నుండి తప్పించి ప్రయాణికుల్ని ప్రమాదం నుంచి తప్పించాడు. అయితే ఈ రహదారిలో కొంత సేపటి వరకు రాకపోకలు ఆగటం వల్ల, ఉదయం సమయంలో పలువురు ఉద్యోగులు విధి నిర్వహణలో భాగంగా ఎఫ్. ఆర్. ఎస్. వేసేందుకు వెళ్లే ఉద్యోగులకు, మరియు ఏమర్జెన్స్ పనిమీద వెళ్లే ప్రజలకు కొంత ఇబ్బంది కలిగింది. దీనికి కారణం ఆర్ అండ్ బి అధికారులు రహదారికి ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేయకపోవడంతో రహదారి విస్తీర్ణం మరియు మలుపులు వాహన చోదకులకు కనిపించక పోవటం ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత రోడ్లు భవనాల శాఖ సిబ్బంది స్పందించి రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి రహదారి ప్రమాదాల లేకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## అలజంగి జోగారావుకి కృతజ్ఞతలు



పార్వతీపురం, జూన్ 23, మేజర్ న్యూస్ : పార్వతీపురం నియోజకవర్గం, సీతానగరం మండలం వైసిపి పార్టీ యువజన విభాగం అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా నియామకం అయిన దాసరి కిషోర్ సోమవారం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆయనకు కృతజ్ఞతలు తెలియచేస్తూ తనకి గొప్ప అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదములు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీతానగరం జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన ఎస్ఐ రాజేష్



సీతానగరం జూన్ 23 మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీతానగరం జిల్లాలను ఎస్సై ఎం రాజేష్ సోమవారం నాడు సందర్శించిన జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల , ప్రస్తుతం వచ్చిన చట్టముల కోసము,యువత చెడు మార్గాన్ని పట్టకుండా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసము సైబర్ నేరముల కోసము అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు ఇళ్ల ప్రసన్న లక్ష్మి తో పాటు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'బాక్సైట్'ను కొల్లగొట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ

గుమ్మలక్ష్మీపురం, జూన్ 23 (మేజర్ న్యూస్): అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి, అనంతగిరి, అరకు తదితర మండలాల పరిధిలో ఉన్న విలువైన "బాక్సైట్ "ను కొల్లగొట్టేందుకు జాతీయ ఖనిజ అభివృద్ధి సంస్థ (ఎన్ ఎం డీ సీ) ద్వారా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ (ఏపీ ఎం డీ సీ)ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సహజ సంపదను కొల్ల గొట్టేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నదని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ అన్నారు. ఈ మేరకు రంజిత్ కుమార్ నేకలతో మాట్లాడుతూ, గతంలో ఇటువంటి కుట్రలు చేస్తే గిరిజనులు తిప్పి కొట్టారని వివరించారు. ఇది "షెడ్యూల్ " ఏరియా భూ భాగమని, 1/70 చట్టం ఉంటే తవ్వకాలు సాధ్యం కాదని, అందుకే ఆ 1/70 చట్టం రద్దు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధం అయ్యాయని అన్నారు. బిజిన ప్రాంతాల్లో ఉన్న ఖనిజాలను తవ్వకాలను అడ్డుకునేందుకు గిరిజనులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే జీ ఓ 3 లేకుండా ఉపాధ్యాయుల నియామకం చేపట్టి గిరిజన ఉపాధ్యాయ అభ్యర్థులకు తీవ్రమైన అన్యాయం చేసిన ప్రభుత్వాలు 1/70 చట్టం రద్దు, సవరణ అని చెప్పి గిరిజనులకు భూమి పై హక్కు లేకుండా చేసేందుకు సిద్ధపడ్డారని తెలిపారు.

## సీఆర్టీల రెన్యువల్‌పై సురేష్ హర్షం

గుమ్మలక్ష్మీపురం, జూన్ 23 (మేజర్ న్యూస్): ఐటిడిఏ పరిధిలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయ సీఆర్టీలను ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వం గిరిజన సంక్షేమ అధికారులు ఉపాధ్యాయులను పాఠశాలలకు విధులలో కొనసాగించాలని ఆదేశాలు జారీచేయడంతో గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు పల్ల సురేష్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### అర్జీలు పారదర్శకంగా

# పరిష్కారానికి చర్యలు

### జిల్లా రెవెన్యూ అధికారి హేమలత





పార్వతీపురం, జూన్ 23, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు (పిజిఆర్ఎస్) వచ్చే దరఖాస్తులకు పారదర్శకంగా పరిష్కారం చూపించాలని జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత అన్నారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు సుధారాణితో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సమస్యలతో వచ్చే వారి ప్రతి ఫిర్యాదుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు, మానవతా కోణంలో ఆలోచించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నామని డిఆర్ఓ అన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల,డివిజనల్, మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునని సూచించారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీరఘట్టం మండలం యు.వెంకంపేటలో ప్రస్తుతం ఉన్న పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని, వర్షాకాలంలో భవనం స్లాబ్ తీవ్రంగా లీక్ అవ్వడం వలన విద్యార్థులు,సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని కొత్త అదనపు భవనాన్ని మంజూరు చేయాలని ఎస్.సింహాచలం అర్జీ అందజేశారు.గుమ్మలక్ష్మీపురం మండలం పి.ఆమటి గ్రామంలో ప్రాథమిక పాఠశాల మూసి వేయడం వలన విద్యార్థులు ప్రాథమిక విద్యకు దూరమవుతున్నారని, విద్యార్థుల భవిష్యత్తు కొరకు ప్రాథమిక పాఠశాలను పునః ప్రారంభించాలని తాడంగి.దమయంతమ్మ, గ్రామస్తులు దరఖాస్తు సమర్పించారు.బలిజిపేట మండలం పి.చాకరాపల్లి గ్రామానికి చెందిన సిహెచ్. నరసమ్మ కొత్త రేషన్ కార్డ్, ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు. సర్వేనెంబర్ 85-2లో ఉన్న భూమికి విద్యుత్ కనెక్షన్ పొందడానికి అవసరమైన రుసుము, సర్టిఫికెట్లను విద్యుత్ శాఖకు సమర్పించానని, గుర్తు తెలియని వ్యక్తులు పనిని అడ్డుకుంటున్నారని వారిపై తగు చర్యలు తీసుకొని,విద్యుత్ కనెక్షన్ పనులను వెంటనే పునరుద్ధరణ చేయాలని పార్వతీపురం మండలం డొంకలకోటపట్నం గ్రామానికి చెందిన డి.లక్ష్మి డిఆర్ఓకు అర్జీ అందజేశారు.గురుగుబిల్లి మండలం వల్లరిగుడబ గ్రామానికి చెందిన అల్లు.సింహాచలమమ్మ ఖాతా నెంబర్ 72- 2,75 లో ఒక ఎకరం భూమికి ఆధార్ లింక్ చేయాలని అర్జీ అందజేశారు.బలిజిపేట మండలం పెద్ద పెంకి గ్రామంలో ఉన్న ఎం.పి.పి స్కూల్ - 1 ను వేరే మోడల్ స్కూల్ లో విలీనం చేయడం వలన విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, స్కూల్ విలీనం ప్రక్రియ చేయవద్దని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతూ దరఖాస్తు అందజేశారు.గురుగుబిల్లి మండలం హిక్కింవలస గ్రామ పాఠశాలలో 3,4,5 వ తరగతి చదువుతున్న విద్యార్థులను గురుగుబిల్లి హైస్కూల్లో కలపడం వలన మా పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని, హై స్కూల్ కి పంపిన విద్యార్థులను హిక్కింవలస ప్రాథమిక పాఠశాలకు పంపించి, యం.పి.పి.స్కూల్ హిక్కింవలస ను మోడల్ ప్రైమరీ పాఠశాల గా చేయాలని గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్,డిఎంహెచ్ఓ డా. ఎస్.భాస్కరరావు, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండల రావు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, ఇంచార్జి జిల్లా విద్యాశాఖధికారి బి.రాజ్ కుమార్, పార్వతీపురం కో ఆపరేటివ్ అధికారి,ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మా స్కూల్ మాకు కావాలి పెదపెంకి గ్రామం చిన్నారుల ఆవేదన

### పెదపెంకి పాఠశాలను మోడల్ స్కూల్‌లో విలీనం చేయడం అన్యాయం

### విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన



పార్వతీపురం, జూన్ 23, మేజర్ న్యూస్ : మా స్కూల్ మాకు కావాలి అని కోరుతూ మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ లో అధికారులకు తమ గోడును వెళ్ళబుచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు వినతిపత్రం సమర్పించారు.తమ గ్రామం విద్యార్థులకు జరుగుతున్న అన్యాయం పై పోరాడి న్యాయం జరిగేలా చూడమని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు కి వినతిపత్రం అందచేసిన విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలుపార్వతీపురం నియోజకవర్గం, బలిజిపేట మండలం, పెదపెంకి గ్రామం దళిత వాడలో గల పెద్దపెంకి ఎంపీపీ -1 ప్రాథమిక పాఠశాల 3, 4, 5 తరగతులను వేరే మోడల్ పాఠశాలలో విలీనం చేస్తూ కూటమి ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు విడుదల చేసినది మొదలు ఆ పాఠశాల పరిధిలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు విద్య సహితం లేకపోవడంతో వారి తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. తమ దళితవాడలో గత 40ఏళ్లకు పైగా కొనసాగుతూ వస్తున్న ప్రాథమిక పాఠశాల ను తొలగించ వద్దు అని ఇప్పటికే అనేక మార్లు మండల అధికారులకు, జిల్లా అధికారులకు తమ గోడు మొర పెట్టుకున్నప్పటికీ ఇంతవరకు ఎవరూ స్పందించడం లేదని ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ కి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు అంతా కలిసి స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు కి వినతిపత్రం అందచేసి తమ సమస్యను ఏకరువు పెట్టారు.మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన అర్థం చేసుకున్న ఆయన ఈ సమస్యపై గ్రీవెన్స్ చేపట్టిన జిల్లా ఉన్నత అధికారిని డి ఆర్ ఓ హేమలత దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరడం జరిగినది. అనంతరం ఈ సమస్యని మీడియా దృష్టికి తీసుకువెళ్లి బాధిత విద్యార్థినీ విద్యార్థులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే జోగారావు నిలబడి వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని మీడియా ద్వారా వారి సమస్యలను తెలియచేసి విద్యాశాఖ మంత్రి లోకేష్ తక్షణం స్పందించి వారి పాఠశాలను యదావిధిగా కొనసాగేలా చూడాలని కోరుచున్నాము అని తెలుపుతూ అందరూ కలిసి రెండు చేతులు జోడించి లోకేష్ కు విన్నవించుకుంటున్నం అని తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గుడివాడ నాగమణి, సర్పంచ్ నగిరి పాపారావు, స్కూల్ కమిటీ చైర్మన్, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తరితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



గుమ్మలక్ష్మీపురం, జూన్ 23 (మేజర్ న్యూస్): భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయం వద్ద డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పుర స్కరించుకొని కార్య క్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాల మౌనప్రార్థనలో పాల్గొన్నారు. ఈ మెరకు పలువురు వక్తలు మాట్లాడుతూ, డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ "ఒక దేశం – ఒక రాజ్యాంగం – ఒక ప్రధాని" అనే నినాదంతో కాశ్మీర్ అంశంలో పోరాడి ప్రాణత్యాగం చేసిన దేశభక్తుడు అని అన్నారు. భారతీయ జనసంఘ్ స్థాపించి, నేటి భారతీయ జనతా పార్టీకి బలమైన పునాది వేశారన్నారు.ఈ సందర్భంగా కార్యకర్తలు ఆయన ఆశయాలను గుర్తుచేసుకుని, దేశ సమగ్రత కోసం నిరంతరంగా పని చేయాలని నిశ్చయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు దివాకర్, దొరబాబు, అప్పలస్వామి,ప్రసాద్, గౌతమ్, భాస్కరావు, వసంత, శివ పాల్గొన్నారు.

## కురుపాం తాసిల్దారుగా జయ



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 23 (మేజర్ న్యూస్):** కురుపాం మండల తాసిల్దారుగా కె. జయ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె పార్వతీపురం జిల్లా కలెక్టరేట్లో విధులు నిర్వహించి ఇటీవల నిర్వహించిన బదిలీల్లో కురుపాం మండలానికి వచ్చారు. ఇంతవరకు ఇక్కడ విధులు నిర్వహించిన రమణమ్మ బలిజిపేట మండలానికి బదిలీపై వెళ్లారు.

## అప్పన్న దొర వలస పాఠశాలను పరిశీలించిన ఎంపీడీవో



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 23 (మేజర్ న్యూస్):** జియ్యమ్మవలస మండలం, అప్పన్న దొర వలస మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో కే. ధర్మారావు సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు.ఎంపీడీవో పాఠశాలకు పరిశీలనకు వెళ్లిన నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోలక నాగరాజు పాఠశాలలో ఉన్నారు. ఎంపీడీవో ధర్మారావు విద్యార్థులకు పలు ప్రశ్నలను వేసి సమాధానాలను రాబట్టారు. అనంతరం పాఠశాలకు చెందిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పాఠశాల ఆవరణలో సేంద్రియ ఎరువులతో కూడిన పలు రకాల మొక్కలను, కూరగాయలను, పండ్లతోట్లను వేయగలరని సూచించారు.

## ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

### బీజేపీ అధ్యక్షులు అశోక్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**గరుగుబిల్లి, జూన్ 23, మేజర్ న్యూస్:** భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు.ఈసందర్భంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మండల బిజెపి అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ ఒక దేశం ఒక రాజ్యాంగం ఒక ప్రధాని అనే నినాదంతో కాశ్మీర్ అంశంలో పోరాడి ప్రాణత్యాగం చేసిన గొప్ప దేశభక్తుడు అని అన్నారు.భారతీయ జనసంఘ్ స్థాపించి, నేటి భారతీయ జనతా పార్టీకి బలమైన పునాది వేశారన్నారు.ఈసందర్భంగా కార్యకర్తలు ఆయ న ఆశయాలను గుర్తు చేసుకుని, దేశ సమగ్రత కోసం నిరంతరంగా పని చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు ఉద్దవోలు సత్య నారాయణ, కలిసేట్టే నరసింగరావు, తుమ్మగుంట శంకర్రావు,పెంట సురే ష్, తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పోడు పట్టాలు ఇవ్వాలి



**పాలకొండ, జూన్ 23 (మేజర్ న్యూస్):** మండలంలో భూ సమస్యలు పరిష్కరించాలని ఆదివాసుల గిరిజన సంఘం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాలకొండ మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దూసి దుర్గారావు సిఐటియు జిల్లా అధ్యక్షులు ధావాల రమణారావు మాట్లాడుతూ పాలకొండ మండలం సింగన వలస పంచాయతీ మల్లమ్మ గూడా వెలగవాడ పంచాయతీ సిరికొండ గూడా సాగు చేస్తున్న మొత్తానికి పోడు పట్టాలు మంజూరు చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఓని రెవెన్యూ పంచాయతీలో విజయరాంపురం గ్రామ పరిధిలో పెత్తందారులు పేరు మీద ఉన్న డి పట్టాలని రద్దుచేసి పేదలకి ఇవ్వాలని డిమాండ్ చేశారు ధర్నా అనంతరం వ్యక్తిగత దరఖాస్తులు మండల సూపర్డెంట్ గారికి సామూహికంగా అందజేయడం జరిగింది కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కాద రాము ,గిరిజన సంఘం నాయకులు ఎస్ మజ్జియ ,భానుచందర్, వి చంప ,చిన్నారావు, రామరాజు, లక్ష్మి ,జోషియా, సుక్కు ,తిరుపతిరావు, సింహాచలం, ఎలియా, తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల ఏర్పాటు చేయండి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 23 (మేజర్ న్యూస్):** పార్వతిపురం కేంద్రంలో నూతనంగా గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను ఏర్పాటు చేయాలని పలు గిరిజన సంఘాల నాయకులు కోరారు. పార్వతిపురం ఐటిడిఏ ఆధ్వర్యంలో ఉన్న విజయనగరం జిల్లా పరిధి ఆంధ్ర గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడుని ఆంధ్ర పాఠశాల నుండి పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు పాఠశాలకు డిప్యుటేషన్ వేసారనీ,డిప్యుటేషన్ వేసి ఆ పాఠశాలలో డిప్యూటీ వార్డెన్ గా నియమించినట్లు తెలిసిందన్నారు. అయితే ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి ఆ ఉపాధ్యాయుడుని అక్రమ డిప్యుటేషన్ రద్దు చేయాలని పలువురు గిరిజన సంఘాలు నాయకులు పల్ల సురేష్, పాలక రంజిత్ కుమార్, ఆరిక చంద్రశేఖర్, ఇంటికుప్పల రామకృష్ణ, జట్ల బంగార్రాజు, కొండగొర్రి చిన్నారావు తదితరులు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో వినతిపత్రం అందజేశారు

## పూర్వ విద్యార్థుల వితరణ



**సీతానగరం, జూన్ 23, మేజర్ న్యూస్:** సీతా నగరం జిల్లా పరి షత్ ఉన్నత పాఠ శాలలో 1996-97 పదవతరగతి చదివిన పూర్వ విద్యార్థులందరూ కలసి పాఠశాలకు ఎనిమిది ఉడెన్ ఛైర్స్ ను తయారుచేసి సోమవారం నాడు ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు ఇల్లా ప్రసన్న లక్ష్మికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులకు పాఠశాల తరపు ప్రధానోపాధ్యాయురాలు కృతజ్ఞతలు తో పాటు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముప్పనేని అనురాధ, పద్మ, సునీత, జె. శ్రీనివాసరావు, ఐ. వి. రమణ, సత్యన్నారాయణ లు , ఉపాధ్యాయులు బి. మాధవి, పి. రామక్రిష్ణ, కొయ్యాన శ్రీరాములు డి. రామారావు మరియు జి. వి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## సుపరిపాలనలో తొలి అడుగులో పాల్గొన్న మధు




**గరుగుబిల్లి, జూన్ 23, మేజర్ న్యూస్:**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భముగా రాజధాని అమరావతిలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు పాల్గొన్నారు.ఈమేర కు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కురుపాం నియోజక వర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరితో కలిసి మధుసూదనరావు పాల్గొన్నా రు.సుపరిపాలనలో తొలి అడుగు సమావేశంలో ఏడాది పాలనలో చేపట్టిన సంస్కరణలు,తీసుకొచ్చిన మార్పులు, అందించిన సంక్షేమము, ఏడాది కాలంలో చేసిన అభివృద్ధిపై ఈకార్యక్రమంలో సమీక్షించనున్నా రు.అదే విధముగా వచ్చే నాలుగు సంవత్సరాలలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు అభివృద్ధి లక్ష్యాలను ఎలా సాధించాలన్న అంశంపై ప్రధానంగా ప్రభుత్వం దృష్టి సారించడం జరుగుతుంది. రాజధాని అమరావతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కురుపాం శాసన సభ్యులు మరియు ప్రభుత్వం విప్ తోయక జగదీశ్వరితో కలిసి కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మధు సూదనరావు హాజరయ్యారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



**తెర్లాం జూన్ 23(మేజర్ న్యూస్ ) :** మండలం లో సోమవారం విద్యుత్ షాక్ తగిలి యువకుడు మృతి చెందిన సంఘటన ఇది. అందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గంగన్నపాడు గ్రామానికి చెందిన పోరాపు రామకృష్ణ (18) డి.గదబవలస గ్రామం సమీపం లో విద్యుత్ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ కు గురైయ్యాయి అక్కడకక్కడే మృతి చెందాడు. మృతుడికి తల్లిదండ్రులు వెంకటమ్మ, సాధన్న దొరఉన్నారు .తండ్రి సాధన్న దొర ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్ ఐ సాగర్ బాబు కేసు నమోదు చేసి, శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం బాడంగి కమ్యూనిటీ ఆసుపత్రి కి తరలించారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కి వాటర్ ప్యూరిఫైర్ అందించిన కార్బన్ రిసోర్స్ కంపెనీ




**బొబ్బిలి, జూన్ 23: మేజర్ న్యూస్:** బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రిలో స్థానిక గ్రోత్ సెంటర్ కార్బన్ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం ప్రభుత్వ ఆసుపత్రికి సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా రోగులకు త్రాగునీరు అందించేందుకు వాటర్ ప్యూరిఫైయర్, విద్యుత్తు లేని సమయంలో విద్యుత్తును అందించేందుకు ఇన్వర్టర్ ను అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే బేబి నాయన పాల్గొని వాటర్ ప్యూరిఫైయర్ ను ఇన్వర్టర్ ను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆర్. శరత్ బాబు, వార్డు కౌన్సిల్ సభ్యులు మరిపి తిరుపతి నాయుడు, ఆసుపత్రి సూపరింటెండెంట్ గేదేల శశి భూషణరావు, ప్రభుత్వ వైద్యులు కృష్ణకుమార్, టిడిపి నాయకులు భాస్కరరావు, ఎంపీడీవో రవికుమార్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకలవ్యుడు జయంతిని ప్రభుత్వ అధికారిక ఉత్సవంగా ప్రకటించాలి : పాలవలస గౌరు



**బాడంగి, జూన్ 23, మేజర్ న్యూస్:** పురాణాలలో ప్రగాఢమైన స్థానాన్ని సంపాదించిన మహావీరుడు, అఖండ ప్రతిభకు మారుపేరు అయిన ఏకలవ్యుని జయంతిని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా జరుపుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా సంఘం ఉమ్మడి విజయనగరం జిల్లా అధ్యక్షులు టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు సోమవారం ఆయన ఓ సందర్భంలో విలేకరులతో మాట్లాడుతూ "ఏకలవ్యుడు అనేది కేవలం ఒక పురాణ పాత్ర మాత్రమే కాదు. ఇది రాష్ట్రంలో ఉన్న ఎరుకల గిరిజనుల ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక" అని అన్నారు. ఈ మహనీయుని సేవలను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఏకలవ్య జయంతిని అధికారికంగా రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని, అన్ని జిల్లాల్లో కార్యక్రమాలు నిర్వహించి యువతకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఇదే సందర్భంలో పాఠశాలల్లో, కళాశాలల్లో ఏకలవ్యుని జీవితం గురించి స్ఫూర్తిదాయక కార్యక్రమాలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేసారు అలాగే రాష్ట్రంలోని ఎరుకల వర్గానికి విద్య, ఉపాధి, ఆరోగ్యం రంగాల్లో మరింత ప్రోత్సాహం కల్పించేందుకు ప్రత్యేక పథకాలు అమలు చేయాలని కూడా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇదే విషయం పై ఈరోజు విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో తమ ఎరుకుల సేవా సంఘ కార్యవర్గ సభ్యులు, పాలవలస పైడితల్లి గొర్లి పైడితల్లి సత్యవతి పలువురు గిరిజన పెద్దలు కలసి వినతి పత్రం అందించారని తెలిపారు "సమాజంలో అట్టడుగు వర్గాల నుంచి వచ్చిన మహానుభావులను గుర్తించి గౌరవించడం ప్రభుత్వ బాధ్యత" అని కావున జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వం స్పందించి ఈ ఏడాది నుండి ఏకలవ్యుడు జయంతిని రాష్ట్ర ప్రభుత్వ అధికారక ఉత్సవంగా నిర్వహించాలని ఆయన కోరారు

## పాత సుంకరపాలెం పాల సంఘం అధ్యక్షుడిగా ఈశ్వరరావు



**కొత్తవలస, జూన్ 13 మేజర్ న్యూస్:** మండలంలోని మేజర్ పంచాయతీ శివారు పాత సుంకరపాలెం గ్రామంలో పాల ఉత్పత్తి దారుల సంఘం భవనంలో సోమవారం జరిగిన పాల సంఘం ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. గ్రామ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా పెదిరెడ్ల ఈశ్వరరావు ఎన్నికయ్యారు. ఈయన 2002 సంవత్సరం నుంచి చింతల దిమ్మ వద్దనున్న ఉమా ద్యూటు పరిశ్రమ కార్మిక సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అయ్యరక సాధికార సమితి డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. మిగతా నెంబర్లు గా లెంక దేవుడు, బేహరా వెంకటలక్ష్మి ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించిన పాల కమిటీ సభ్యులకు గ్రామ పెద్దలు పెదిరెడ్ల సూరిబాబు( ప్రెస్), బెహరా విష్ణు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ఈశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వేతన కార్యదర్శి గవర అప్పారావు గ్రామస్తులు బెహరా ముత్యాలు పాత్రుడు, సన్యాసి పాత్రుడు, పెదిరెడ్ల దేముడు, గనిశెట్టి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీకి ఎంపికైన
# సీతానగరం విద్యార్థిని శ్రావణి



**సీతానగరం జూన్ 23 మేజర్ న్యూస్:** సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థిని బంక శ్రావణి సోమవారం నాడు విడుదల చేసిన ఐఐఐటీ శ్రీకాకుళం కేంపస్ కి సెలెక్ట్ కావడంతో ప్రధానోపాధ్యాయులు ఇళ్ల ప్రసన్న లక్ష్మి. ఉపాధ్యాయులు. పాఠశాల సిబ్బంది విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు.

## వైభవంగా మాస శివరాత్రి పూజలు



**లక్కవరపుకోట, జూన్ 23, మేజర్ న్యూస్ :** మండలంలో లింగంపేట ఎల్ కోట శివాలయాల్లో మాస శివరాత్రి సందర్భంగా వేద పండితులు అక్కాజోస్యుల శ్రీహరిశర్మ ఆధ్వర్యంలో ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు హెూమాలు అభిషేకాలు నిర్వహించారు ఉదయం లింగంపేట ఉమా లింగేశ్వర స్వామి ఆలయంలో బిల్వార్చన అభిషేకాలు నిర్వహించగా రుద్ర హెూమం అభిషేకాలు శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో భక్తులు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీహరి శర్మ మహాశివరాత్రికి మాస శివరాత్రికి ఉన్న భేదాన్ని వివరిస్తూ ఆయా శివరాత్ర ల్లో ఏ విధంగా మహా శివున్నీ పూజిస్తే ఏ ఏ సత్ఫలితాలు కలుగుతాయో శివాను గృహం ఎలా లభిస్తుందో భక్తులకు వివరించారు భోళా సంకరుడిగా పిలవబడే మహాశివుడు ఈ సృష్టిలో ప్రతి జీవికి రక్షకుడని ఆయన కృప లేనిదే చీమైనా కుట్టదనే సత్యాన్ని శివ భక్తుల గ్రహించాలని మానవుడికి ఏమి జరిగినా అతని పూర్వజన్మ కర్మ ఫలితంగా కొన్ని అలాగే ప్రస్తుతం మనం చేస్తున్న కర్మల ఫలితం గా కొన్ని అనుకోకుండా మంచైనా చెడైనా జరుగుతుందని ఏది ఎప్పుడు ఎలా జరిగినా అది శివాజ్ఞ గా భావించాలి అని అన్నారు మంచివారికి భగవంతుడు ఎప్పుడూ మంచి చేస్తారు అనేది వాస్తవం అని కష్టాలు కావాలని కల్పించి భక్తులను పరీక్షించేందుకు భగవంతుడు చేసే ఒక మాయగా ప్రతి ఒక్కరు భావించి ధైర్యంగా శివుని పైన భారం ఉంచి మంచి మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలని సూచించారు

## టంకాల దుర్గారావు ఇక లేరు



**పాలకొండ, జూన్ 23, మేజర్ న్యూస్:** బిజెపి సీనియర్ నాయకులు, తూర్పు కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ టంకాల దుర్గారావు ఇక లేరు. కొద్ది రోజులు గా అనారోగ్యం తో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. గతం లో రైల్వే బోర్డు మెంబర్ గా పని చేశారు. ఈయన మృతి పట్ల కూటమి నాయకులు తమ సంతాపం తెలియ జేశారు.

## వంట గది పై విరిగిన మామిడి చెట్టు



**తెర్లాం జూన్ 23 ( మేజర్ న్యూస్)** మండల పరిధిలోని పాముల వలస పాఠశాల ఆవరణలో ఇటీవల కురిసిన గాలి వర్షానికి మామిడి చెట్టు విరిగి పడి వంట గది పై కప్పు నెల మట్ట మైంది. ప్రమాదం జరిగినప్పుడు వంట మనిషి లేకపోవడం పెద్ద ప్రమాదం తప్పిందని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు దార్లపూడి రాంమోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే వాటర్ ట్యాంక్ కూడా కూలిపోయింది. తద్వారా పిల్లలకు తాగునీరు కి మరుగు దొడ్లు నిర్వహణకు అనేక కష్టాలు కు గురవుతున్నామని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు దృష్టికి తీసుకు వెల్లామని అయినా ఫలితం కనపడం లేదని ఉపాధ్యాయులు రాంమోహన్ రావు తెలిపారు. స్కూల్ కమిటీ చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కార దిశగా మాట్లాడాలంటే ఎస్.ఎం.ఎస్.నిధులు లేవని కనీసం చాక్పీస్ లు కూడా కొనుకొనే దారే లేదని పిల్లలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించింది విరిగిన మామిడి చెట్టును తొలగించి వంట గది మరమత్తులు చేయించి వంటలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అదే విధంగా బోర్ మరమత్తులు కూడా చేయించి తారునీరు అందేలా చూడాలని ఆ స్కూల్ కమిటీ చైర్మన్ పి.పార్వతి ఉపాధ్యాయులు విద్యార్థులు తలిదండ్రులు కోరుతున్నారు.

## తొలి ఏడాది సుపరిపాలన సమీక్షలో పాల్గొన్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి



**పాచిపెంట / సాలూరు, జూన్ 23: మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా రాష్ట్ర సుపరి పాలన సమీక్ష సమావేశాన్ని రాష్ట్ర రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి పాల్గొని పార్వతీపురం మన్యం జిల్లాలో ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించడం జరిగిందని ఆమె అన్నారు. గిరిజన మంత్రి సంధ్యారాణి తో పాటు కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి, జిసిసి చైర్ పర్సన్ శ్రావణ్ కుమార్, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ రెడ్డి, మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎం టిఎస్ టీచర్స్‌నీ సింగిల్ హెచ్ఎం వున్నా స్కూల్స్‌లో వేయాలి



**లక్కవరపుకోట, జూన్ 23: మేజర్ న్యూస్ :** మినిమం టైం స్కేల్ టీచర్స్ ను పదిమంది పిల్లలు ఉండి హెచ్ఎం ఒక్కరే ఉన్నచోట వేయాలని ఒక్క ఉపాధ్యయుడు అటు ఎచ్ ఎం గా బాధ్యత నిర్వహిస్తూ ఇటు ఐదు సబ్జెక్టులను ఒకటి నుంచి 5వ తరగతి పిల్లలకు ఎలా బోధించగలరని దీనివల్ల హెచ్ఎం ఒత్తిడికి గురి అవడమే కాకుండా పాఠశాల అభివృద్ధికి సంబంధించిన ఇతర పనులు చేసే వీలు కుదరదని జిల్లా అధికారులు ఈ సమస్యను గుర్తించి కనీసం పదిమంది పిల్లలు ఉన్నచోట హెచ్ఎం కి తోడుగా ఎం టి ఎస్ టీచర్ ను వేయాలని కోరారు బోధనలో సమూల మార్పులు తీసుకువచ్చి బోధించేందుకు వివిధ రకాల కొత్త సబ్జెక్ట లను అనుసంధానం చేయడం వలన ఒకటి నుంచి ఐదు తరగతులకు ఒకే టీచర్ బోధించడం వలన అటు విద్యార్థులకు ఉపాధ్యాయులకు సమస్యలు ఎదురవుతాయని మిడ్ డే మీల్స్ వంటి వాటిపై హెచ్ఎం దృష్టి పెట్టేందుకు ఇబ్బందిగా ఉంటుందని ఆయన అన్నారు కనుక ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యను అర్థం చేసుకొని ఎంటిఎస్ టీచర్లను హెచ్ఎం కి తోడుగా ఇవ్వాలని కోరారు ఉపాధ్యాయుల సమస్యలు అనేకం పెండింగ్ లో ఉన్నాయని అన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు

## మాజీ ఎమ్మెల్యే అలజంగికి కృతజ్ఞతలు తెలిపిన యువజన అధ్యక్షులు కిషోర్



**సీతానగరం, జూన్ 23, మేజర్ న్యూస్:** పార్వతీపురం నియోజకవర్గం, సీతానగరం మండలం వైసిపి పార్టీ యువజన విభాగం అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా నియామకం అయిన దాసరి కిషోర్ సోమవారం నాడు మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావుని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆయనకు కృతజ్ఞతలు తెలియచేస్తూ తనకి గొప్ప అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదములు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాలతో పోలీసులు ప్రత్యేక నిఘా



**నర్సీపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్:** సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి ఎల్ రేవతమ్మ ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నర్సీపట్నం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ మరియు టౌన్ ఎస్ఐ రమేష్ సారథ్యంలో, నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెదబొడ్డేపల్లి మార్కెట్ యార్డ్, ఎస్సీ కాలనీ, పెద్ద బొడ్డు పెల్లి జంక్షన్, మరియు జోగినాధునిపాలెం ప్రాంతా ల్లో డ్రోన్ కెమెరా ద్వారా ప్రత్యేక పట్టణ పోలీసులు నిఘా నిర్వహించారు. అనుమానిత ప్రాంతాలను డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేశారు, ఆసాం ఘిక శక్తుల కదలికలపై నిఘా వేసేందుకు మరియు ముందస్తు నేర నివార ణ చర్యల్లో భాగంగా తనిఖీలు నిర్వహించామని సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## స్పీకర్ అయ్యన్నను కలసిన కైట్ విద్యాసంస్థల ప్రతినిధులు



**నర్సీపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్:**నర్సీపట్నంలో సోమవారం సాయంత్రం నిర్వహించనున్న కైట్ 'ఆలంబన' సెమినార్లో పాల్గొనడానికి వచ్చిన కైట్ విద్యాసంస్థల బృందం సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, నర్సీపట్నంలో వ్యక్తిత్వ వికాస నిపుణులతో సెమినార్ ఏర్పాటు చేయడం ఆనందించదగ్గ విషయమన్నారు. నర్సీపట్నం పరిసర ప్రాంతాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఈ అవగాహన సదస్సు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కైట్ విద్యాసంస్థల ప్రతినిధులు రాష్ట్రంలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడే విద్యను ఎలా అందించాలి అనే కొత్త కోణంలో ట్రైనింగ్ ఇప్పించాలని కోరగా స్పీకర్ అయిన స్పందిస్తూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి ఉపాధ్యాయులు శిక్షణకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వై రామకృష్ణ, జేఎన్టీయూ ప్రొఫెసర్ డాక్టర్ కెవిఎస్ జి మురళీకృష్ణ, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు కొండిపర్తి ప్రదీప్ సరస్వతి దంపతులు . ప్రముఖ విద్యావేత్త సూర్య పొన్నాడ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు లారీ డీ

### - 15 మంది గాయాలు - తప్పిన ప్రమాదం



**కశింకోట, జూన్ 23, మేజర్‌న్యూస్:** మండలంలోని బయ్యవరం జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొన్న సంఘటనలో పెద్ద ప్రమాదం తప్పింది. నర్సీపట్నం డిపోకు చెందిన అల్ట్రా డీలక్స్ ఆర్టీసీ బస్సు విశాఖపట్నం వెళుతూ దారిలో బయ్యవరం వద్ద ముందు వెళ్తున్న లారీని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో బస్సు ముందు భాగం నుజ్జయింది. ప్రమాదం జరిగే సమయానికి బస్సులో 34 మంది ప్రయాణికులు ఉన్నారు. లారీని ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొనడంతో ప్రయాణికులు ఒకరిపై ఒకరు చల్లాచెదురుగా పడ్డారు. ఈ సంఘటనలో బస్సు డ్రైవర్ తోపాటు సుమారు 15 మందికి గాయాలయ్యాయి. వీరిలో బస్సు డ్రైవర్ తీవ్రంగా గాయపడగా, మిగిలిన ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యానికి తరలించారు. బస్సు రోడ్డు మధ్యలో ఉండి పోవడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. ప్రయాణికులంతా స్వల్ప గాయాలతో బయటపడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సంఘటనా స్థలాన్ని అనకాపల్లి డి.ఎస్.పి శ్రావణి, కశింకోట సీఐ అల్లు స్వామి నాయుడు పరిశీలించారు.

## విశాఖలో వైసిపి యువత పోరు



**విశాఖపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్:** బూటకపు హామీలతో ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం యువతను మోసం చేస్తుందని వైఎస్ఆర్సిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజు అన్నారు. వైఎస్ఆర్ సీపీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న యువత పోరు కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలోని జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు వైకాపా శ్రేణులు ర్యాలీ నిర్వహించాయి. అనంతరం డిఆర్ఓ కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూరాష్ట్రంలో యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం కొత్తగా ఉద్యోగాలు ఇవ్వక, ఇస్తానన్న నిరుద్యోగ భృతి ఇవ్వక మోసం చేస్తుందన్నారు. షెడ్యూల్ ప్రకారం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులకు టీడీపీ కూటమి సర్కారు స్వస్తి పలికిందని చెప్పారు. 2024- 25 విద్యా సంవత్సరానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.2,800 కోట్లు, హాస్టల్ మెయింటెనెన్స్ ఖర్చులు కింద రూ.1,100 కోట్లు కలిపి మొత్తం రూ.3,900 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక 2025-26 విద్యా సంవత్సరానికి రూ.3,900 కోట్లు అవసరం అయితే బడ్జెట్‌లో కూటమి సర్కారు కేవలం రూ.2,600 కోట్లు మాత్రమే కేటాయింపులు జరిపిందంటూ మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, చిరుద్యోగుల తొలగింపు ఆందోళన కలిగిస్తుందన్నారు. 2.66 లక్షల మంది వాలంటీర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని వారిని నమ్మించి కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఏపీ ఫైబర్ నెట్ లో 2 వేల మందిని తొలగించారని, వైద్య ఆరోగ్య శాఖలో స్పెషలిస్ట్ వైద్యుల నియామకం ఆపేశారని చెప్పారు. ఎండీయూ వాహనాలు రద్దు చేయడం వల్ల 20 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ భృతి కి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, నియోజకవర్గ సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, మళ్ళ విజయ ప్రసాద్ , తిప్పల దేవన్ రెడ్డి , మొల్లి అప్పారావు, విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర, శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, మాజీ శాసన సభ్యులు తైనాల విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఐటి సంస్థకు ఎంపికయిన డిజిపురం విద్యార్థిని



**సంతబొమ్మాళి, జూన్ 23, మేజర్‌న్యూస్:** మండలం లో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల దండు గోపాలపురం గ్రామానికి చెందిన విద్యార్థిని చక్క.సమజ్ఞ 584 మార్కులు సాధించడంతో ఐఐఐటీ నూజివీడు, క్యాంపస్ నందు సీటు సాధించింది. వీరిని ప్రధానోపాద్యాయులు పిట్ట.గం గన్న, ఉపాధ్యాయులు పాటశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాద్యాయులు మాట్లాడు తూ ఐఐఐటీ విద్యాసంస్థ మంచి ప్రఖ్యాత సంస్థ అని అందులో సీట్లు పొందటం గొప్ప విషయమని 2024 లో ఈ అమ్మాయి అక్క చక్క.అనిత కూడా ఐ ఐ ఐటీ సీటు సాధించి శ్రీకాకుళం క్యాంపసు లో చదువుతున్నారు. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు అక్కచెలేళ్ళు సీట్లు సాధించటం విశేషము. ఈ విద్యార్థిని అక్కడ కూడా మరింత బాగా చదివి పాటశాలకు, తల్లితండ్రులకు పేరుతేవాలని మంచి స్థాయిలో స్థిరపడాలని కోరారు. ఈకార్ర్యమములో ఉపాధ్యాయులు భాస్కరరావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీరావు, జె.శ్రీనివాసరావు, మురళీధర రాజు, రాము, సూర్య ప్రకాష్, ఉమ, శ్రీధరు, విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, పాఠశాల కమిటీ సభ్యులు విద్యార్థినినీ అభినందించారు.

## ఈస్ట్ మ్యాన్ క్లీన్ ఎనర్జీ పాదముద్రను ఆధునిక సోలార్ ఉత్పత్తి రేంజ్‌తో విస్తరించింది

**విశాఖపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్:** ఈస్ట్ మ్యాన్ ఆటో, పవర్ లిమిటెడ్ అనేది ఒక సోలార్ ఎనర్జీ ఉత్పత్తులకి సంబంధించిన తయారీ సంస్థ. అది దాని పాదముద్ర ని ఆంధ్రప్రదేశ్ వరకు శక్తివంతమైన లైన్ అప్ అత్యధిక పనితీరు తో సోలార్ ఉత్పత్తులను అందిస్తుంది. మన్నికైన మరియు నిలకడైన శక్తి కోసం పెరుగుతున్న డిమాండ్ కి సమాధానం గా ఈస్ట్ మ్యాన్ ఇప్పుడు గ్రిడ్ టై ఇన్వెర్టర్స్, హైబ్రిడ్ ఇన్వెర్టర్ లు, ఆఫ్ గ్రిడ్ ఇన్వెర్టర్ లు, లీడ్ యాసిడ్ మరియు లిథియం బ్యాటరీలు, సోలార్ ప్యానల్స్ ని అందిస్తుంది. వాటన్నటినీ గృహ అవసరాలకు, కమర్షియల్ మరియు పరిశ్రమలో వాడుక కోసం తయారు చేసారు. ఈస్ట్మ్యాన్ యొక్క ఇన్వెర్టర్ రేంజ్ అనేది రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ని ఎలాంటి అంతరాయం లేకుండా చెయ్యడానికి తయారు చేసారు. అవి వినియోగదారులకు కావాల్సిన సోలార్ ఎనర్జీ ని గ్రిడ్ కి తిరిగి వెనక్కి పంపించడానికి సహాయపడతాయి. అలా అది ఎలెక్ట్రిసిటీ బిల్స్ ని బాగా తగ్గిస్తుంది మరియు పచ్చని శక్తి యొక్క వాడుక కి మద్దతు ఇస్తుంది.

## అప్పటి మాటలే నేటి కార్యకర్తలకి స్ఫూర్తి

### బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ



**టెక్కలి, జూన్ 23, మేజర్‌న్యూస్:** దేశ సమైక్యత, సమగ్రతల కోసం ప్రాణాలర్పించిన నిస్వార్థ దేశభక్తుడు, జనసంఘ్ వ్యవస్థాపకుడు డా. శ్యాం ప్రసాద్ ముఖర్జీ అప్పటి మాటలే నేటి కార్యకర్తలకి స్ఫూర్తిని నింపిందని బిజెపి మండల అధ్యక్షులు జర్జన రాంజీ పేర్కొన్నారు. బలిదాన దివాస్ సందర్భంగా మండలంలోని టెక్కలి రామకృష్ణ మఠం, తిర్లింగి, విక్రమపురం, తొలిసురుపల్లి గ్రామాల పోలింగ్ బూతులలో ఆయన చిత్రపటాలు ఏర్పాటు చేసి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య చంద్రులు ఉన్నంతవరకు సుందర కాశ్మీర్ మనదే మనదే అంటూ నినాదాలు చేస్తూ ఆనాటి జమ్మూ కాశ్మీర్ మనదే అంటూ 370 ఆర్టికల్ రద్దు చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమానికి నాంది పలికిన మహొన్నతమైన నేత, ఆనాటి ప్రారణే జమ్మూ కాశ్మీర్ మన భూభాగంలో చేరిందని, అప్పటి ఆయన మాటలే నేటి కార్యకర్తలకి స్ఫూర్తిని నింపిందని తెలిపారు. నేటి బిజెపి పార్టీ కార్యకర్తలు అందరూ కూడా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశలతో ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ నడుపూరు లక్ష్మీనారాయణ, బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి, ఎస్టీ మోర్చా అధ్యక్షులు జన్ని పరమేశ్వరరావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధూపాన రాజ్ కుమార్ రెడ్డి, మండల మాజి అధ్యక్షులు గూనా మీనా కుమార్, మండల ప్రధాన కార్యదర్శిలు నేతింటి రాజారావు మరియు శాసనపురి శ్రీను, మండల ఉపాధ్యక్షులు పిట్ట రామ్మోహన్ రావు, శోభమ్మ, రాము తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీ కు ఎంపికైన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు..




**నరసన్నపేట, జూన్ 23, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సప్ప ప్రవీణ్, తోట హర్షవర్ధన్ రాందేవ్ త్రిబుల్ ఐటీ కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పైడి వెంకట్రావు తెలియజేశారు. తమ పాఠశాలలో 10వ తరగతి చదివి 587 మార్కుల సాధించిన ప్రవీణ్ శ్రీకాకుళం త్రిబుల్ ఐటీ లోను, 576 మార్కుల సాధించిన హర్షవర్ధన్ రాందేవ్ ఆర్కే వ్యాలీ త్రిబుల్ ఐటీ లోను సీట్లు సంపాదించినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## 26 నుండి పనులు నిలుపుదల చేయనున్న మున్సిపల్ కార్మికులు



**పలాస, జూన్ 23, మేజర్‌న్యూస్:** గత కొన్ని సంవత్సరాలనుండి అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈ నెల 26 నుండి పనులు బంద్ చేస్తున్నట్లు మున్సిపల్ శానిటేషన్ కార్మికులు పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ రామారావు సోమవారం కు నోటీసు ఇచ్చారు.మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియూ అనుబంధం జనరల్ బాడీ సమావేశం సి హెచ్ మురగన్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం లో యూనియన్ జిల్లా కార్యదర్శి యన్ బలరామ్,సిఐటీయూ జిల్లా కార్యదర్శి యన్ గణపతి ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడుతూ 2011-12 సంవత్సరాల పి యఫ్ డబ్బులు కార్మికుల ఖాతాలలో జమ చేయకుండా జాప్యం చేస్తూనే ఉన్నారని విమర్శించారు.పని చేసేందుకు పని ముట్లు కూడా ఇవ్వకుండా పని చేయమనడం సబబుకాదని అన్నారు.చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అన్ని మున్సిపాలిటీలో ఉద్యోగాలు ఇచ్చినా ఈ మున్సిపాలిటీలో ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు.ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అనేకసార్లు విన్నవించినా ఫలితం లేకపోవడం వల్లే 26 నుండి పనులు బంద్ చేస్తున్నామని తెలిపారు.అలాగే లేబర్ కోడ్ లు రద్దు చేయాలని జులై 9 న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.మోడీ తెచ్చిన లేబర్ కోడ్ లను ఈ రాష్ట్రంలో అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా సిద్ధం కావడం కార్మికులకు ద్రోహం చేయడమేనని అన్నారు. కనీస వేతనాలు, ప్రభుత్వ రంగసంస్థల పరిరక్షణ,పి యఫ్,గ్రాట్యుటీ అమలు వంటి సమస్యల పరిష్కారం కోసం ఈ జులై 9 సమ్మె చేపడుతున్నామని తెలిపారు.ఈ సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు మోహన్,యం రవి, మకె వెంకటి,యస్ శంకర్, యస్ రమేష్, యస్ తిరుపతి,ప్రకాష్ శకుంతల, గురువారి, మఉషా తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## సిటీఆర్‌ను పరామర్శించిన దేశం నేత ఆగతముడి



**కొత్తూరు, జూన్ 23, మేజర్‌న్యూస్:** సీనియర్ కమ్యూనిస్ట్ పార్టీ నేత చౌదరి తేజేశ్వరరావు ను అప్పటి కామ్రేడ్, ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఆగతముడి భైరగినాయుడు ఆయన స్వగృహం లో కలసి పరామర్శించారు. ఇద్దరు నేతలు కూడ మావోయిస్టుల పోరాట యోధులు. ప్రజాసమస్యలు కోసం పోరాటం సాగించిన ఇద్దరు నేతలు ఒకరినొకరు కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొన్నారు. శ్రీకాకుళం జిల్లా, సిపియం పార్టీ ప్రధాన కార్యదర్శి గా చాలా కాలం పనిచేసిన సిటీఆర్ గత కొంతకాలం నుండి ఇంటివద్ద విశ్రాంతి తీసుకొంటున్నారు. సిటీఆర్ 1967 ప్రాంతంలో సుమారు దశాబ్ద కాలం మావోయిస్టు ఉద్యమం లో పోరు బాట పట్టి పేద ప్రజల కు అండగా పోరాటం చేశారు.ఆ సమయంలో ప్రభుత్వ చర్యలతో క్రామేడ్ సిటీఆర్, ఎబియన్ లు అరెస్టై విశాఖ సెంట్రల్ జైలు లో ఐదేళ్ల పాటు గడిపారు.ప్రస్తుతం ఇద్దరు వేర్వేరు రంగాలలో ఉన్న కామ్రేడ్ భావాలు మాత్రం ఒక్కటే.ప్రజల పక్షాన అనేక పోరాటాలు చేసిన నిజమైన కమ్యూనిస్ట్ వాదులు ఒకరినొకరు కలుసు కోవడం సంతోషం వ్యక్తం చేశారు.

## నేటి నుంచి ఆధార్ క్యాంపులు

**మునగపాక, జూన్ 23, మేజర్‌న్యూస్:** మండలంలో పలు గ్రామాలలో 24వ తేదీ మంగళవారం మునగపాక,గంటవానిపాలెం, 25వ తేదీ బుధవారం అరబుపాలెం నాగవరం,26 తేదీ నాగులపల్లి తోటాడ, 27వ తేదీ వాడ్రాపల్లి, పి ఆనందపురం గ్రామాలలో ఆయా పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎం ఉషారాణి, ఈ ఓ ఆర్ డి ఎం కామరాజు, ఏవో ప్రసాదు తెలిపారు, ఈ ఆధార్ క్యాంపులను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## జలుమూరు పీహెచ్సీ వైద్యాధికారిగా సుజాత




**జలుమూరు, జూన్ 23, మేజర్‌న్యూస్:** మండలంలోని జలుమూరు పిహెచ్సి వైద్యాధికారిగా జి. సుజాత తో పాటు ఎం. సంధ్య వైద్యాధికారిగా సోమవారం నూతనముగా విధులకు హాజరై బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా వైద్య సిబ్బంది పుష్ప గుచ్ఛముతో ఆహ్వానం పలికారు. వైద్యాధికారిణి జి సుజాత మాట్లాడుతూ అందరము కష్టపడి పని చేస్తే మనకు మరింత మంచి పేరు వస్తుందని మీరందరూ మరింతగాన సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ చిన్న రాజులు తో పాటుగా సిబ్బంది పాల్గొన్నారు. ఉర్లాం పిహెచ్సి వైద్యాధికారిగా జి సుజాత, సంతబొమ్మాళి వైద్యాధికారిగా ఎం సంధ్యా విధులు నిర్వహించి బదిలీపై జలుమూరు పి ఎస్ సి కి వచ్చారు.

## అఫ్షోర్ నిర్వాసితులకు న్యాయం చేయాలి



**మెలియాపుట్టి, జూన్ 23, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలం లోని చీపురుపల్లి గ్రామ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి వెంటనే న్యాయం చేయాలని తాసిల్దార్ బి .పాపారావు కు టిడిపి నాయకులు ఇప్పిలి కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వాసితులు వినతి పత్రం సోమవారం అందజేశారు. ఈ సందర్భముగా కృష్ణారావు మాస్టారు మాట్లాడుతూ.... కొంతమంది నిర్వాసితులకు పూర్తిస్థాయిలో ప్యాకేజీ అందలేదని, వ్యవసాయ బావులకు నష్ట పరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.టెంపరరీ పై గ్రేట్ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో ప్యాకేజీలు అందజేయాలన్నారు. అలాగే 145000 రూపాయలు చెల్లించిన నిర్వాసితులందరికీ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. అధికారులు గ్రామములో సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇస్తున్నా రని, ఇచ్చిన హామీలు నెరవేరడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్వాసితులకు పూర్తిస్థాయిలో సమస్య లను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ఆయనతో పాటు పానిల త్రినాథ్,గుమ్మడు జగన్,బర్రి వినోద్,దుర్యోధన మేస్త్రీ,దక్కటి పాపయ్య, ఒకనకరాజు,వెంకటరావు తో పాటు పలువురు నిర్వాసితులు ఉన్నారు.

## ట్రిపుల్ ఐటీకి నలుగురు విద్యార్థులు ఎంపిక



**కోటబొమ్మాళి, జూన్ 23, మేజర్‌న్యూస్:** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు తొలివిడతలో ట్రిపుల్ ఐటీ ప్రవేశానికి ఎంపికయ్యారు. బి. రేవతి, ఎస్. కీర్తిక నూజివీడు ట్రిపుల్ ఐటీ కి, ఎస్. హిందూ, జి.ద్రాక్షాయణిలు శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ కి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావు తెలిపారు. వీరి ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ బోయిన వెంకటరమణ, గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు. కాగా గడచిన ఏడాది సైతం ఈ పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు ట్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం గమనార్హం.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**ఆమదాలవలస, జూన్ 23, మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అసరా నిలుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు . ఆమదాలవలస నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలోని బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి 39 మంది లబ్ధిదారులకు 1.30 కోట్లు రూపాయల నిధులు తీసుకువచ్చి నిస్సహాయులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అత్యధిక నిధులను తీసుకువచ్చి పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ కృషితో పెద్ద ఎత్తున నిధులను తీసుకువచ్చి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు నందివాడ గోవిందరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు అంబల్ల రాంబాబు, రొట్టవలస మాజీ ఎంపీటీసీ తాడేల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని 11 ఏళ్ల సుపరిపాలనలో భాగంగా కే.ఎస్.ఎం ప్లాజాలో వృత్తి నిపుణుల సమావేశం



**పాతపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం 5 మండలాల బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, వివిధ సంఘ్ పరివార క్షేత్రాలకు, వృత్తినిపుణులకు తెలియచేయునది ఏమనగా రేపు అనగా మంగళవారం 24-06-2025 న సాయంత్రం 4 గంటలకు జాతీయ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధాని 11 ఏళ్ల సుపరిపాలన కార్యక్రమం లో భాగంగా వృత్తి నిపుణుల సమావేశం కే.ఎస్.ఎం ప్లాజా కల్యాణ మండపం, పాతపట్నంలో నిర్వహించబడును. ఈ కార్యక్రమం లో డాక్టర్లు, లాయర్లు, వ్యాపార ప్రముఖులు,చార్టెడ్ అకౌంటెంట్స్, ఉపాధ్యాయులు, ఇంజనీర్లు, పారిశ్రామికవేత్తలు,వివిధ సంఘ్ పరివార్ క్షేత్రాలు మొదలగు వారు హాజరవుతున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి, వక్త రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీ విశ్వనాథరాజు .ప్రత్యేక అతిధి శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు విచ్చేయుచున్నారు కావున మీరు మీ మీ మండలాల్లో,గ్రామాల్లో ఉన్నటువంటి వృత్తి నిపుణులను గుర్తించి స్థానిక సమావేశమునకు కే.ఎస్.ఎం.ప్లాజా కల్యాణమండపం,పాతపట్నం పంపించవలసినదిగా పాతపట్నం మండల బీజేపీ అధ్యక్షులు పడాల షణ్ముఖరావు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాన రాఘవరావు తెలియచేయుటమైనది.

## బుధవారం విద్యుత్క అంతరాయం.

**సబ్బవరం, జూన్ 23, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం లోని సబ్బవరం డి2 సెక్షన్ పరిధిలోని 33/11 కె.వి అంతకాపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని అడిషనల్ బ్రేకర్ ( ఆర్ డి ఎస్ ఎస్ ) స్కీమ్ పనులు కారణంగా తేది: 25 ( బుధవారం ) ఉదయం 9:00 ఏ ఎం నుండి 1:00 పి ఎం వరకు అంతకపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గుల్లేపల్లి, మల్లునాయుడుపాలెం, మొగలిపురం, బోధువలస, అయ్యన్నపాలెం, మర్రిపాలెం, అంతకపల్లి,వంగలి,రాయపురాగ్రహారం, టెక్కలిపాలెం, నాయనమ్మపాలెం, ఆరిపాక, గొట్టివాడ, పెదయతపాలెం, బంగారమ్మపాలెం, అద్దురు, ఎల్లుపి, నాయనమ్మపాలెం,లగిసెట్టిపాలెం, గాలిభీమవరం, చినయాతపాలెం, కిల్లివాని పాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున ఆయా గ్రామాల ఏ పి ఈ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ కసింకోట ఒక ప్రకటనలో తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**చింతపల్లి, జూన్ 23, మేజర్‌న్యూస్:** వాతావరణ మార్పు లతో వ్యాపించే సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్. వి. నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజా రవీంద్రనాథ్ చౌదరి సూచించారు. మండల కేంద్ర మైన చింతపల్లి లోని బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాల లతో పాటు వ్యవసాయ పాలిటెక్నిక్ (అగ్రికల్చర్ పాలిటెక్నిక్) కళాశాలలో సోమవారం ఉచిత వైద్య శిబిరం లు నిర్వ హించారు. ఈ శిబిరంలో సుమారు 300 మంది విద్యా ర్థులకు వైద్య సేవలు అందిం చామని డాక్టర్ రాజా రవీంద్ర నాథ్ తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల జలుబు, దగ్గు, జ్వరం వంటి సీజనల్ వ్యాధు లు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. అలాంటి లక్షణా లు కనబడితే వెంటనే సమీపం లోని ఆరోగ్య కేంద్రాలను గాని వైద్య సిబ్బంది ని గానీ సంప్ర దించి వైద్య సేవలు పొందాలని ఆయన సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరి శు భ్రత పాటించాలన్నారు. కాచిన నీటినే ప్రతి ఒక్కరూ, ప్రతిసారి త్రాగాలని, ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో ఎం ఎల్ హెచ్ పీ .లక్ష్మి, వైద్య సిబ్బంది సత్యారావు, లక్ష్మణమ్మ, ఆశా కార్యకర్తలు, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత సమయంలో అర్జీలు పరిష్కరించాలి

**- స్వీకరించిన అర్జీలు 256**

**- డి.అర్వో వై.సత్యన్నారాయణ రావు**



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 23, మేజర్‌న్యూస్:** ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన అర్జీలు నిర్ణిత సమయంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామమణి, జిల్లా సర్వే భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజు, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం నిర్వహించిన పి.జి.అర్.ఎస్. లో 256 అర్జీలు స్వీకరించడం జరిగిందని డి.అర్వో తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాలాజీ, జిల్లా పంచాయతీ అధికారి సందీప్, జిల్లా విద్యా శాఖ అధికారి జి అప్పారావు నాయుడు, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుధీర, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సర్కారుపై నిరసన గలం



**అక్కయ్యపాలెం, జూన్ 23, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేకే రాజు ఆధ్వర్యంలో విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఉరుకూటి చందు నిర్వహణలో విశాఖపట్నం జిల్లా పరిషత్ జంక్షన్ నుండి జిల్లా కలెక్టర్ల వారి కార్యాలయంకు "యువత పోరు" భారీ నిరసన ర్యాలీగా వెళ్లి డిఆర్ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ కె.కె రాజు మాట్లాడతూ.. రాష్ట్రంలో యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం కొత్తగా ఉద్యోగాలు ఇవ్వక, ఇస్తానన్న నిరుద్యోగ భృతి ఇవ్వక మోసం చేస్తూ, ఉన్న ఉద్యోగాలు తీసివేస్తూ లక్షలమంది పొట్ట కొడుతోంది. షెడ్యూల్ ప్రకారం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులకు టీడీపీ కూటమి సర్కారు స్వస్తి పలికింది. 2024- 25 విద్యా సంవత్సరానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.2,800 కోట్లు, హాస్టల్ మెయింటెనెన్స్ ఖర్చులు కింద రూ.1,100 కోట్లు కలిపి మొత్తం రూ.3,900 కోట్లు చెల్లించాలి. ఇక 2025-26 విద్యా సంవత్సరానికి రూ.3,900 కోట్లు అవసరం అయితే బడ్జెట్‌లో కూటమి సర్కారు కేవలం రూ.2,600 కోట్లు మాత్రమే కేటాయింపులు జరిపింది. మొత్తం రూ.7,800 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. వెంటనే ఈ నిధులు విడుదల చేయాలి. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, చిరుద్యోగుల తొలగింపు ఆందోళన కలిగిస్తోంది. 2.66 లక్షల మంది వాలంటీర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. వారిని నమ్మించి మోసం చేశారు. ఇస్తానన్న రూ.10వేలు జీతం ఇవ్వక, ఉన్న ఉద్యోగాన్నీ పీకేశారు. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్లో పని చేసిన 18 వేల మంది రోడ్డున పడ్డారు. ఏపీ ఫైబర్ నెట్ లో 2 వేల మందిని తొలగించారు. వైద్య ఆరోగ్య శాఖలో స్పెషలిస్ట్ వైద్యుల నియామకం ఆపేశారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లపై రాజకీయ కక్షలతో తొలగిస్తున్నారు. ఎండీయూ వాహనాలు రద్దు చేయడం వల్ల 20 వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఏపీఎండీసీలో పని చేస్తున్న వందల మందిని ఇంటికి పంపేశారు. ఆప్కాస్ రద్దు చేసేందుకు ప్రయత్నించడం దారుణం. పశుసంవర్ధక శాఖలో చిరుద్యోగులనూ తొల గించేందుకు ఉపక్రమిస్తున్నారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4 లక్షలకు పైగా ఉద్యోగాలను తొలగించారు. తొలగించిన వారందరినీ తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలి. ప్రభుత్వం హామీ ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాలు వెంటనే కల్పించాలి. ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. కాని, జాబ్ క్యాలెండర్ ప్రకటించడంలేదు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే వరకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీ నేటికీ అమలుకు నోచుకోలేదు. రాష్ట్రంలో సుమారు 1.60 కోట్ల నిరుద్యోగ కుటుంబాలకు అన్యాయం జరుగుతోంది. ఏటా ఈ పథకానికి ఇవ్వాల్సింది రూ.57,600 కోట్లు కాగా, రెండు బడ్జెట్లలోనూ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. తద్వారా నిరుద్యోగ యువత రూ.1,15,200 కోట్లు నష్టపోయారు. వెంటనే నిరుద్యోగ భృతి నిధులు చెల్లించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, నియోజకవర్గ సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, మళ్ళ విజయ ప్రసాద్ , తిప్పల దేవన్ రెడ్డి , మొల్లి అప్పారావు, విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర, శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణిమాజీ శాసన సభ్యులు తైనాల విజయ కుమార్, చింతలపూడి వెంకట రామయ్య డిప్యూటీమేయర్ కతమూరి సతీష్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దొడ్డి కిరణ్, యువజన విభాగం అధికార ప్రతినిధి మహ్మద్ ఇమ్రాన్, యువజన విభాగం జోనల్ అధ్యక్షులు అంబటి శైలేష్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కొండా రెడ్డి, రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు పెర్ల విజయ్ చంద్ర , జాన్ వెస్లీ , జిల్లా మాజీ అధ్యక్షులు కోలా గురువులు, పార్టీ నాయకులు రొంగాలి జగన్నాధం , గోలగని శ్రీనివాస్ , రవి రాజు , సతీష్ వర్మ , జిల్లా అనుబంధ అధ్యక్షులు పెదాడ రమణి కుమారి, సనపల రవీంద్ర భరత్, శివ రామకృష్ణ, బర్కత్ అలీ, సకలభక్తుల ప్రసాదరావు, కర్రి రామి రెడ్డి, బోండా ఉమా మహేశ్వరరావు, దేవరకొండ మార్కొండేయులు, పిలా ప్రేమ కిరణ్ , కార్పొరేట్లు బాణాల శ్రీనివాస్ , కటారి అనిల్ కుమార్ రాజు , ముమ్మ లక్ష్మి , పద్మా రెడ్డి , చెన్నా జానకి రామ్ , రెయ్యి వేమక్త రమణ , కోడిగుడ్ల పూర్ణిమ, అల్లు శంకర్ రావు , వావిళ్ళ ప్రసాద్, కరజాడ వెంకట నాగ శశికళ, బిపిఎన్ కుమార్ జైన్ , రాష్ట్ర జిల్లా పార్టీ మరియు అనుబంధ కమిటీ సభ్యులు అల్లంపల్లి రాజ బాబు , మాధవి వర్మ, బి పద్మావతి , శ్రీదేవి వర్మ , రామన్న పాత్రుడు , కిరణ్ రాజు , పల్లా దుర్గారావు, డా.మంచా నాగ మల్లీశ్వరి, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బలిదాన్ దివస్ సందర్భంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఘన నివాళి



**అక్కయ్యపాలెం, జూన్ 23, మేజర్‌న్యూస్:** సీతమ్మధారలో ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో ఘన నివాళి. దేశ సమగ్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన భారతీయ జనసంఘ వ్యవస్థాపకులు, మహనీయ జాతీయవాది డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్‌ను పురస్కరించుకొని, ఉత్తర నియోజకవర్గంలోని బీజేపీ కార్యాలయంలో 160 బూత్‌లో ఘనంగా నివాళులు అర్పించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణు కుమార్ రాజు , బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ శ్రీ మాధవ్ , బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీ పరశురామ రాజు , శ్రీ సత్యారావు మాస్టర్ , నార్త్ కన్వీనర్ శ్రీ సురేష్ బాబు , శ్రీమతి శ్యామల దీపికా , శ్రీ సునీల్ , శ్రీ ధనేష్ , శ్రీ సురేష్ , శ్రీ శంకర్ రావు , మండల అధ్యక్షులు, వార్డు అధ్యక్షులతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని వ్యతిరేకిస్తూ, "ఏక్ దేశ్ మే దో నిషాన్, దో విధాన్, దో ప్రధాన్ నహీ చలేగా" అనే నినాదంతో దేశ సమైక్యత కోసం పోరాడి, 1953 జూన్ 23న శ్రీనగర్ జైలులో రహస్య పరిస్థితుల్లో ప్రాణత్యాగం చేశారు. వారి త్యాగం, దేశభక్తి బీజేపీ కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా, "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం కూడా చేపట్టారు. డాక్టర్ ముఖర్జీ గారి ఆశయాలను సాకారం చేస్తూ, దేశ సమగ్రత, అభివృద్ధి కోసం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 73వ బలిదాన దినోత్సవం



**పద్మనాభం, జూన్ 23,మేజర్‌న్యూస్:** తమటపు నాగమణి భారతీయ జనతా పార్టీ పద్మనాభ మండల అధ్యక్షురాలు ఆధ్వర్యంలో మండల బిజెపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న తమటపు నాగమణి ముందుగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ భారతదేశ అంతర్భాగమని ఒక దేశము ఒక జెండా అన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ 1901 జూలై ఆరవ తేదీన జన్మించారని 52 సంవత్సరాల నడివయసులో దేశం కోసం బలిదానం చేసిన దేశభక్తుడని కొని ఆడారు. కలకత్తా యూనివర్సిటీ ఉపకులపతిగా మరియు ప్రధాని నెహ్రూ నేతృత్వంలో పరిశ్రమల శాఖ మంత్రిగా దేశ ప్రజలకు సేవలందించారని అన్నారు . 1951 అక్టోబర్ 21 న భారతీయ జనసంఘ పార్టీని స్థాపించి వ్యవస్థాపక అధ్యక్షుడిగా 1953 వరకు సేవలందించారని అన్నారు. 1953 సంవత్సరము జూన్ నెల 23వ తేదీన వారు పరమపదించారని అన్నారు . దేశభక్తుల జయంతులు, వర్ధంతులు చేసుకుంటూ వారిని స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పద్మనాభం మండల నేతలు సిరిపురపు వెంకటరావు , పాలూరి కృష్ణరావు , ఆర్ శ్రీనివాస్ , కలగర్ల పేర్రాజు , ఈశ్వరరావు , చలుమూరి నాయుడు , సురేష్ , సన్యాసిరావు నాయుడు, తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

## గిరిజనుల అభివృద్ధికి ప్రాధాన్యత



**మెలియాపుట్టి., జూన్ 23, మేజర్‌న్యూస్:** గిరిజనులు అన్ని విధాలా అభివృద్ధి చెందాలని ఎంపీడీవో ఎన్.పి. పండా అన్నారు. సోమవారం మెలియాపుట్టి మండలంలోని గొడ్డ గ్రామ పంచాయతీల్లో జన్ జాతీయ గౌరవ్ వర్స్ వేడుకల్లో భాగంగా గ్రామసభలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గిరిజనులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లేందుకు గ్రామసభల ద్వారా వివరాలు సేకరించడం జరుగుతోందన్నారు. ఆర్థిక స్థితిగతులు మెరుగుపరిచేందుకు ప్రణాళికలు తయారుచేయడం జరుగుతోందన్నారు. గిరిజన గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడంతో గిరిజనుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు నుంచి వ్యవసాయానికి ఆయిల్ ఇంజన్లు కావాలని దరఖాస్తులు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జగన్మోహనరావు, వెలుగు ఏపీఎం .త్రినాధమ్మ, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు

## పలాస ప్రజల గుండెచప్పుడు..మాజీ ఎమ్మెల్యే 'జుత్తు'

### కిడ్నీ వ్యాధి పై అసెంబ్లీలో గళం విప్పిన నేత
### పలాస రూపురేఖలు మార్చిన అభివృద్ధి ప్రదాత
### ఘనంగా బేతాళపురంలో జుత్తు జగన్నాయకులు 66వ జయంతి వేడుకలు



**పలాస, జూన్ 23, మేజర్‌న్యూస్:** సామాన్య కుటుంబం నుంచి వచ్చిన పలాస మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ జుత్తు జగన్నాయకులు పలాస నియోజకవర్గం రూపురేఖలు మాత్రమే కాక ఉద్దాన ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న కిడ్నీ వ్యాధి మహమ్మారి గురించి తొలిసారిగా అసెంబ్లీలో గళం విప్పి ప్రజా ప్రతినిధిగా నిలిచారని డాక్టర్ వైయస్సార్ ఉద్యాన వర్సిటీ పాలకమండలి మాజీ సభ్యులు బత్తిన లక్ష్మణ్ అన్నారు.సోమవారం పలాస నియోజకవర్గం మందస మండలం బేతాళపురం గ్రామంలో స్వర్గీయ జుత్తు జగన్నాయకులు 66వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.తొలుత జుత్తు జగన్నాయకులు విగ్రహానికి వైఎస్ఆర్సిపి మందస మండల యువజన అధ్యక్షులు దున్న హరికృష్ణ,బత్తిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బత్తిన లక్ష్మణ్ మాట్లాడుతూ..పలాస నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా నిలిచిన "జుత్తు జగన్నాయకులు" సేవలు శాశ్వతంగా పలాస ప్రజలు గుండెల్లో నిలిచే ఉంటాయని చెప్పడానికి మారు మూల గ్రామాల్లో సైతం అనేక రహదారులు, వంతెనలు,మౌలిక రంగ వసతులు,మంచినీటి సౌకర్యం,అనేక కొత్త పాఠశాలల నిర్మాణం,ప్రభుత్వ ఆసుపత్రులు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు అతి తక్కువ సమయంలో శ్రీకారం చుట్టి .. శాశ్వతమైన అభివృద్ధిని ప్రసాదించిన ప్రధాత అని ఆయనను కొనియాడారు.ఆయన ఆశయాలు నేటి తరం యువ రాజకీయ నాయకులు,వివిధ స్థాయిల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బత్తిని లక్ష్మణ్ కోరారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ పి నాయకులు గుంటు లింగరాజు,జుత్తు పాపారావు,కీలు మోహనరావు,తాడాల అప్పలస్వామి, మడియ రుశేంద్ర రావు,జుత్తు నారాయణ, సంగారు కృష్ణ,గొంతు చంద్రయ్య,దున్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో లోతుగెడ్డ పరామర్శలు



**కొత్తూరు, జూన్ 23, మేజర్‌న్యూస్:** మండలంలో మండల పరిషత్ నేత దేశం నాయకుడు యల్ తులసీ వర ప్రసాదరావు పలువుర్ని పరామర్శించారు.మండల కేంద్రమైన కొత్తూరు గండివలస ధర్మరావు తల్లి,చీడి భాస్కరరావు కోడలు అనారోగ్యం తో మృతి చెందడం తో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రఘాడ సానుభూతి తెలియ జేశారు.దిమిలి గ్రామానికి చెందిన దారపు నారాయణమూర్తి సతీమణి అనారోగ్యం తో మృతి చెందిందని తెలుసు కొన్న ఆమె కుటుంబీకుల్ని పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన వండాన లాల్ బాబు ప్రమాదం లో చేయి విరగడం , దారపు షణ్ముఖరావు కు గుండె ఆపరేషన్ కావడం తో వారికీ పరామర్శించారు.ఆయన వెంట మజీ సర్పంచ్ యల్ లక్ష్మీనారాయణ నాయుడు,గోగుల చిట్టిబాబు, పడాల వెంకట కృష్ణ , దారపు రామకృష్ణ ,కాశీబాబు, దారపు ఖాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురం జాబ్ మేళా విజయవంతం



**ఇచ్ఛాపురం, జూన్ 23, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ అధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కు నిరుద్యోగ యువత నుంచి విశేష స్పందన లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇచ్ఛాపురంలోని ఆదిత్య డిగ్రీ కళాశాల ఆవరణలో సోమవారం ఈ జాబ్ మేళా జరిగింది. ఈ మేళాలో 17 ప్రైవేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. మొత్తం 832 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా, వారిలో 281 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ మాట్లాడుతూ, "గతంలో యువత ఉద్యోగాల కోసం కంపెనీల చుట్టూ తిరిగేవారు. ఇప్పుడు కంపెనీలే మన వూరు చేరుకుని ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నాయ్. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి" అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ఎం. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి సంస్థ చేపడుతున్న కార్యక్రమాల వల్ల యువత నైపుణ్యాల్లో ముందడుగు వేస్తున్నారని తెలిపారు. ప్రతి నిరుద్యోగి ఈ రోజు జరిగిన జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ మాట్లాడుతూ, ఉద్యోగం దక్కిన ప్రాంతం దూరమైనా సరే మొదట ఉద్యోగాన్ని అందిపుచ్చుకోవాలని, తర్వాత మంచి భవిష్యత్తు కోసం మార్గం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జి దాసరి రాజు, కళాశాల డైరెక్టర్లు ఎస్‌వీ రమణ, జె. శేఖర్, టీ. కామేష్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి సేవా సమితి ఆద్వర్యంలో సాయి పల్లకిసేవ



**కోటబొమ్మాళి, జూన్ 23, మేజర్‌న్యూస్:** మండలంలోగల అక్కయ్యవలస గ్రామంలో కోటబొమ్మాళి సత్యసాయిసేవాసమితి ఆద్వర్యంలో సోమవారం సాయి పల్లకిసేవ కార్యక్రమం గ్రామస్థులుతో కలిసి ఘనంగా నిర్వహించారు. శ్రీ సత్యసాయి గ్రామసేవ కార్యక్రమంలో భాగంగా సాయి పల్లకిసేవ నిర్వహిస్తున్నామని, గ్రామ పుర వీధుల్లో మహిళ భక్తులు పల్లికిని మోస్తూ , సాయి నామం స్మరిస్తూ, భజనలు చేస్తూ ఊరేగించారు. ఈ కార్యక్రమంలో సాయిసేవా కన్వీనర్ ఆనందరావు, సాయి భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 6, 7, 8 & 9వ తరగతి పరీక్ష సమయాల మార్పు

**శ్రీకాకుళం, జూన్ 23, మేజర్‌న్యూస్:** జిల్లాలో అంబేద్కర్ గురుకుల విద్యాలయాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 6, 7, 8 & 9వ తరగతిలో మిగిలియున్న సీట్ల అడ్మిషన్ కోసం దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ ఇప్పటికే 8 పాఠశాలలో జూన్ 19 నుండి జరుగుచున్నట్లు గురుకులాల జిల్లా సమన్వయకర్త గుంపుల గ్రేస్ వెల్లడించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని/విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా బాలురుకు దుప్పలవలస, బాలికలకు ఎచ్చెర్లలో ను జూన్ 25న బుధవారం నాడు 6, 7వ తరగతులకు ఉదయం 10 గంటల నుండి 11.00 గంటల వరకు, అదే రోజు మధ్యాహ్నం 8, 9వ తరగతులకు విద్యార్థిని/విద్యార్థులకు 2.00 గంటల నుండి 3.00 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని వివరించారు. కావు విద్యార్థిని/విద్యార్థులు పరీక్ష సమయాల మార్పును గమనించగలరని తెలియజేస్తూ, దరఖాస్తు చేసుకొనుటకు గడువు మరో రెండు రోజులు ఉన్నందున, వెనుకబడిన వర్గాల విద్యార్థిని/విద్యార్థులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఇతర వివరములకు ఈ దిగువ తెలియజేసిన నెంబర్ 8 ఫోన్ చేసి సమాచారము పొందగలరు. 9701736862/9000314209.

## ప్రజా పిర్యాదులు చట్ట పరిధిలో పరిష్కారం చూపాలి

### అదనపు ఎస్పీ కెవి రమణ



**శ్రీకాకుళం, జూన్ 23, మేజర్‌న్యూస్:** ప్రజా పిర్యాదులు చట్ట పరిధిలో పరిష్కారం చూపాలి అని, ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో (పిజిఆర్ఎస్) స్వీకరించే పిర్యాదులు పరిష్కారానికి శ్రద్ధ వహించి ఆయా పిర్యాదులు కు ప్రాధాన్యత ఇచ్చి, త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ అధికారులను అదనపు ఎస్పీ కె.వి.రమణ ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార కార్యక్రమంలో అదనపు ఎస్పీ 58 మంది , పిర్యాదు దారులు నుంచి వినతలు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి,ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు.వృద్దులు, వికలాంగుల అర్జీ దారులు వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆయా ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయకుండా,తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని అదనపు ఎస్పి కెవి రమణ అధికారులను ఆదేశించారు.

## బోయిన కుటుంబాన్ని పరామర్శించిన దువ్వాడ శ్రీకాంత్



**కోటబొమ్మాళి, జూన్ 23, మేజర్‌న్యూస్:** టిడిపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కళింగ కోమటి సంఘం అధ్యక్షులు బోయిన గోవిందరాజులు, టీడీపీ మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్‌ల మాతృమూర్తి ప్రేమకుమారి మృతి చెందడంతో సోమవారం పలాస టిడిపి నాయకుడు దువ్వాడ శ్రీకాంత్ పరామర్శించి ఓదార్జారు. అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గోవిందరాజులతో పాటు ఆయన సోదరుడు రమేష్, గోపాల్ తదితరులను పరామర్శించి సంతాపం తెలిపారు.

## ఐటీడీఏ ధర్నాపై విస్తృత ప్రచారం



**అరకులోయ, జూన్ 23, మేజర్‌న్యూస్:** పాడేరు ఐటిడిఏ కార్యాలయం వద్ద ఈనెల 27వ తేదీ శుక్రవారం ఆదివాసీ గిరిజన సంఘం చేపడుతున్న ధర్నాపై విస్తృతంగా ప్రచారం జరుగుతుంది.ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద ఆదివాసీ గిరిజన జాతి కుటుంబాలు (పి వి టి జి)చేపడుతున్న ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం బకాయి పడ్డ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించేందుకు రంగం సిద్ధం చేసింది.ఈ ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఇప్పటికే ఆదివాసి గిరిజన జాతి కుటుంబాలకు సంఘం పిలుపునిచ్చింది. అయితే ఆదివాసీ గిరిజన సంఘం ఇచ్చిన పిలుపుతో సరిపెట్టుకొని మండలశాఖ ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షుడు, సుంకరమెట్ట గ్రామపంచాయతీ సర్పంచ్ గెమ్మెల.చిన్నబాబు పి వి టి జి గ్రామాల్లో విస్తృతస్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు.ఆదిమ జాతి గిరిజన కుటుంబాలు నివసిస్తున్న గ్రామాల్లోనే కాకుండా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో,శుక్ర,ఆదివారాల్లు అరుకు, సుంకరమెట్టలలో జరిగే వారపు సంతల్లో ప్రచారం చేస్తూ జన్మన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలు అర్ధాంత రంగా నిలిచిపోయి మొండి గోడలతో దర్శనం ఇవ్వడానికి గల కారణాలను గెమ్మెల.చిన్న బాబు లబ్ధిదారులకు వివరిస్తున్నారు. మండల వ్యాప్తంగా గత వారం రోజులుగా జరుగుతున్న విస్తృత ప్రచార కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు,సుంకరమెట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ చిన్న బాబుతో పాటు ఆ సంఘం కార్యనిర్వాహక సభ్యులు నాని బాబు,నితీష్ కుమార్, రాజశేఖర్,సాయికుమార్, భాస్కరరావు,సత్తిబాబు, యేసయ్య,సిమోన్ తదితరులు పాల్గొంటున్నారు.

## వైద్య నిపుణురాలుగా డాక్టర్ నీలవేణి నియామకం



**చింతపల్లి, జూన్ 23, మేజర్‌న్యూస్:** చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి లో చిన్న పిల్లల వైద్య నిపుణురాలు గా ( చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ ,సివిల్ సర్జన్) డాక్టర్ ఎం నీలవేణి ని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సోమవారం ఆమె చింతపల్లి ఏరియా ఆసుపత్రి లో చిన్నపిల్లల వైద్య నిపుణు రాలు(చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ సివిల్ సర్జన్) గా విధుల్లో చేరారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన వైద్య ఆరోగ్యశాఖ సాధారణ బదిలీలలో భాగంగా ఆమెను అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి నుంచి అల్లూరి జిల్లా చింతపల్లి ఏరియా ఆసుపత్రికి బదిలీ చేశారు..దీంతో ఆమె చింతపల్లి ఆసుపత్రిలో చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ గా విధుల్లో చేరారు.

## అత్యధిక ఆన్లైన్ యోగా భాగస్వామ్యంతో మరో ప్రపంచ రికార్డును నెలకొల్పిన హాబిల్డ్

**విశాఖపట్నం, జూన్ 23, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, భారతదేశపు మొట్టమొదటి హ్యాబిట్ నిర్మాణ వేదికఅయిన హాబిల్డ్, 'ప్రపంచవ్యాప్తంగా అత్యధిక హాజరుతో నిర్వహించిన ఆన్లైన్ యోగా తరగతి' అనే శీర్షికతో ఓ కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. ఈ ఘనత ద్వారా హాబిల్డ్, యోగా ప్రాముఖ్యతను ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరించింది. జూన్ 21 ఉదయం, అధికారికంగా ధృవీకరించబడిన ఈ ప్రపంచ రికార్డులో, 169 దేశాల నుండి 7,52,074 మందికి పైగా పాల్గొనేవారు హాబిల్డ్‌కి చెందిన ప్రముఖ యోగా గురువు సౌరభ్ బోత్రా నిర్వహించిన సామూహిక, మార్గదర్శిత సెషన్‌లో యోగా సాధన చేశారు. 45 నిమిషాల సెషన్, నాగ్‌పూర్ నుండి ప్రత్యక్ష ప్రసారం చేయబడింది మరియు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉండటం ద్వారా, ఇది 100కు పైగా దేశాల నుండి యోగా అభ్యాసకులను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా, ఇది ఇప్పటివరకు జరిగిన అత్యంత విస్తృతమైన, అంతర్జాతీయ స్థాయి యోగా కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచింది. ఇది ఇప్పటివరకు హాబిల్డ్ యొక్క ఐదవ ప్రపంచ రికార్డు. జనవరి 2024 లో, ఇది 2,46,252 మంది వీక్షకులతో యూట్యూబ్లో యోగా లైవ్ స్ట్రీమ్ కోసం చాలా మంది వీక్షకులకు గిన్నిస్ వరల్డ్ రికార్డును నెలకొల్పింది, తరువాత 5,99,162 మంది వీక్షకులతో యోగా పాఠం కోసం ఒకే రోజులో అత్యధిక ప్రత్యక్ష వీక్షకుల కోసం వరల్డ్ రికార్డ్స్ యూనియన్ టైటిల్ మరియు 2,87,711 మంది పాల్గొనే వర్చువల్ ధ్యాన తరగతిలో అత్యధిక హాజరుతో గుర్తింపు పొందింది. 2023లో, వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ద్వారా వర్చువల్ యోగా తరగతిలో హాబిల్డ్ అత్యధిక హాజరును కలిగి ఉంది, దీనికి 1,34,057 మంది హాజరయ్యారని ఆ సంస్థ ప్రతినిధి సౌరభ్ బోత్రా తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వాటర్ ప్యూరిఫైర్ అందించిన కార్బన్ రిసోర్స్ కంపెనీ



**బొబ్బిలి, జూన్ 23: మేజర్ న్యూస్:** బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రిలో స్థానిక గ్రోత్ సెంటర్ కార్బన్ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం ప్రభుత్వ ఆసుపత్రికి సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా రోగులకు త్రాగునీరు అందించేందుకు వాటర్ ప్యూరిఫైయర్, విద్యుత్తు లేని సమయంలో విద్యుత్తును అందించేందుకు ఇన్వర్టర్‌ను అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే బేబి నాయన పాల్గొని వాటర్ ప్యూరిఫైయర్ ను ఇన్వర్టర్ ను సోమవారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ ఆర్. శరత్ బాబు, వార్డు కౌన్సిల్ సభ్యులు మరిపి తిరుపతి నాయుడు, ఆసుపత్రి సూపరి ంటెండెంట్ గేదేల శశి భూషణరావు, ప్రభుత్వ వైద్యులు కృష్ణకుమార్, టిడిపి నాయకులు భాస్కరరావు,ఎంపీడీవో రవికుమార్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు




**శ్రీకాకుళం, జూన్ 23, మేజర్‌న్యూస్:** అర్జీలు సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో ఆయన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన అర్జీలలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, డ్వామా, మహిళా శిశు సంక్షేమం, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పంచాయతీ, ఎపిఈపీడిసియల్, సర్వే, భూగర్భ గనులు, ఇరిగేషన్, తదితర శాఖల సమస్యల పై 106 అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ వేణుగోపాల్, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు ఆయా శాఖల వద్ద పెండింగ్ లో అర్జీలు పై సమీక్షించారు. అర్జీలు సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## సి.సి రోడ్, సి సి డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మునిసిపల్ చైర్ పర్సన్ శరత్



**బొబ్బిలి, జూన్ 24: మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణాభివృద్ధికి కట్టుబడివున్నామని మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీ ఆర్ శరత్ తెలిపారు.ఈ మేరకు సోమవారం బొబ్బిలి నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ బేబీ నాయన ఆదేశముల ప్రకారం బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలో ఉన్న 14 వ వార్డు నందు పూల్ బాగ్ బై పాస్ రోడ్డు దగ్గర 6 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే సి సి డ్రైన్ కు మరియు 20వ వార్డు మెహర్ కాలనీలో ఎస్ ఎస్ ఎస్ డిగ్రీ కళాశాల వద్ద రోడ్డు మరియు శ్రీ మరిపి తిరుపతి నాయుడు ఇంటి వద్ద రోడ్డులను సుమారు 10 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే సి.సి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బొబ్బిలి పురపాలక సంఘ చైర్ పర్సన్ శ్రీ ఆర్ శరత్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బిలి పురపాలక సంఘంను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. శంకుస్థాపన చేసిన పనులు అన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ కోటేశ్వర రావు మరియు పలువురు కౌన్సిలర్లు, వార్డు ఇన్ చార్జ్ లు మరియు టి.డి.పి నాయకులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీకి ఎంపికైన 10 మంది మహాత్మాజ్యోతి బాపూలే విద్యార్థినులు




**లక్కవరపుకోట,, జూన్ 24: మేజర్ న్యూస్:** మండలం లోని జమ్మదేవి పేట కేంద్రముగా నడుస్తున్న కొత్త వలస మహాత్మా జ్యోతి బా పూలే బి సి బాలికల పాఠశాల లో 2024-25 లో పదవ తరగతి లో మంచి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన పదిమంది విద్యార్థినీలకు రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ట్రిబుల్ ఐటీ లో మొత్తంగా 10 మందికి అడ్మిషన్లు లభించాయని ప్రిన్సిపాల్ విజయకుమార్ పాత్రో తెలిపారు ఈ కళాశాలలో జాయిన్ అయినవారు ఇంటర్ నుంచి ఇంజనీరింగ్ పూర్తి అయ్యేవరకు అభ్యసిస్తారని పేద విద్యార్థులకు ఇటువంటి చక్కని అవకాశం లభించింది అని నా పాఠశాలలో చదివిన పదిమందికి ఒకేసారి అవకాశం లభించడం సంతోషంగా ఉందని మంచి మార్కులు తెచ్చుకుని విద్యార్థులకు మార్కులు సాధించేందుకు సహకరించిన ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలియజేశారు.

## ఆరిజన్ ఫార్మాలో ప్రమాదం- ఇద్దరు ఉద్యోగులకు గాయాలు



**పరవాడ, జూన్ 23, మేజర్‌న్యూస్:** ఫార్మ రాంకీ ఎస్సీ జడ్ లో అరీజన్ ఫార్మా పరిశ్రమంలో లిక్విడ్ లైన్ నుండి లీక్ ఇద్దరు కార్మికులకి గాయాలు అయ్యాయి. సోమవారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో కెమిస్ట్, కాంటాక్ట్ కార్మికుడు జగదీష్,తులసిలు గాయపడ్డారు . వారిని చికిత్స కొరకు విశాఖలో ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద తీవ్రతపై పరిశ్రమల శాఖ కాలుష్య నియంత్రణ మండలి పోలీస్ శాఖ అధికారులు విచారణ నిర్వహిస్తున్నారు తరచూ ఫార్మా పరిశ్రమలలో ప్రమాదాలు జరగడం భద్రతా లోపాలే కారణమంటూ నిర్ధారణ చేయడం జరుగుతుందే తప్ప వాటిని ఆచరణలో పెట్టే అవకాశాలు మాత్రం ఫార్మాసిటీలో కనిపించడం లేదు మనుషుల ప్రాణాలు పోతున్న తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారుల తీరిపై సర్వత్ర ఆందోళన వ్యక్తం అవుతోంది హార్మా పరిశ్రమలలో పనిచేసే ఉద్యోగులు కార్మికుల భద్రతను గాలికి వదిలేసి లాభాలు ధ్యేయంగా ఫార్మా పరిశ్రమల యాజమాన్యాలు పనిచేస్తున్నాయని ఆరోపణలు వస్తున్న వాటిని పట్టించుకునే వారే లేకపోవడంతో తరచూ ఫార్మా పరిశ్రమంలో ప్రమాదాల జరగడం పరిపాటిగా మారింది. ఆరిజెన్ ఫార్మా పరిశ్రమల ప్రమాదంపై విచారణ చేపట్టాలి సిఐటియు నాయకులు గని శెట్టి దీనిపై సమగ్రమైన విచారణ చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శంకర్రావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగిన పరిశ్రమ వద్దకి సిఐటి నేతలు వెళ్లడానికి ప్రయత్నించగా రాంకీ యాజమాన్యం చెందిన సెక్యూరిటీ గార్డులతో ఎస్సీ జెడ్ గేటు వద్ద నేతలను అడ్డుకున్నారు. జరిగిన ఘటన విషయాలను బయటకు తెలియకుండా పరిశ్రమ యాజమాన్యం, రాంకీ యాజమాన్యం కుమ్మక్కై విషయాన్ని గోప్యంగా ఉంచే ప్రయత్నం చేశారు. గాయపడ్డ కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ చేయాలని శంకర్రావు, గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వలన భద్రత ఆడిట్ నిర్వహించకపోవడం వల్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ఇట్లాంటి ఘటనలు పునరావతమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ వలన కార్మిక శాఖ అధికారులకు పరిశ్రమల తనిఖీ అధికారులకు అధికారాలను తీసివేసారని దీనివల్ల యాజమాన్యాలు ఇష్టానుసారంగా బాధ్యతను గాలికి వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఇద్దరు కార్మికులు కోలుకునే వరకు పూర్తిస్థాయి వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.